ప్రజాశక్తి

ఆదివారం 16 నవంబర్ 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు

తెనాలి సబ్ ట్రెజరీలో

మరో కుంభకోణం



తెనాలి ఉప ఖజానా కార్యాలయం

- వార్షిక తనిఖీలలో రూ.19 లక్షల అదనపు చెల్లింపులు గుర్తింపు
- గతంలోనూ పలు అవకతవకలు.. తీరుమారని సిబ్బంది
- అదనపు చెల్లింపులు రికవరీ చేస్తున్నాం : ఎటిఒ

ప్రజాశక్తి తెనాలి

సబ్ ట్రెజరీ కార్యాలయ సిబ్బంది తీరు మారటం లేదు. ప్రభుత్వ ఖజానాకు సంబంధించి బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారులే నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. అడ్డదారులు తొక్కుతున్నారు. ఇటీవల వార్షిక తనిఖీలలో రూ.19 లక్షలు అదనపు చెల్లింపులను అధికారులు గుర్తించినట్లు సమాచారం. గతంలో కూడా ఉద్యోగి సాంకేతిక పరిజ్ఞానంతో సొంత ఖాతాకు నగదు జమ చేసుకున్న సంగతి తెలిసిందే. తెనాలి ఉప ఖజానా కార్యాలయంలో తాజాగా వెలుగు చూసిన బాగోతం ఇలా ఉంది.సబ్ ట్రెజరీ కార్యాలయం వివాదాలకు కేంద్రబిందువైంది. ఇటీవల వార్షిక తనిఖీ పేరుతో సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఉన్నతాధికారులు తనిఖీ చేశారు. తనిఖీలలో పలు అవకతవకలు వెలుగు చూశాయి. దీనిలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టమైంది. రూ.19 లక్షలు అదనపు చెల్లింపులను గుర్తించారు. ఆడిట్ అభ్యంతరాలను పట్టించుకోకుండా, కేవలం చేతివాటం ప్రదర్శించి అడ్డగోలుగా బిల్లుల చెల్లింపుకు తెరతీసినట్లు తెలుస్తోంది. అభ్యంతరాలు ఉన్న బిల్లులకు కొత్త టోకెన్లు ఇచ్చి మరీ, బిల్లుల చెల్లింపుకు పాల్పడినట్లు అధికారుల పరిశీలనలో వెల్లడయింది. ఈ మొత్తం పింఛనుదారుల ఖాతాలకు జమైనట్లు తెలిసింది. అధికారుల చేతి వాటం బయటపడేసరికి చప్పుడు కాకుండా ఆ మొత్తాన్ని రికవరీ చేసే పనిలో పడ్డారు. పైగా సి ఎఫ్ ఎం ఎస్ బిల్లుల జనరేషన్లో జరిగిన పొరపాటుగా ట్రెజరీ అధికారులు సమర్ధించుకుంటున్నారు. ఇప్పటికే పింఛను

2లో



మీడియాకు వివరాలు తెలుపుతున్న డిఎస్‌పి భానోదయ

పోక్సో కేసులో నిందితులు అరెస్టు

సహకరించిన బాలిక అమ్మ,అమ్మమ్మకూ శిక్ష

ప్రజాశక్తి-గుంటూరు

బాలికకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకొని, ఆమెపై అత్యాచారానికి పాల్పడిన 20ఏళ్ల వ్యక్తిని అరెస్ట్‌చేసిన పోలీసులు, అనంతరం సమగ్ర దర్యాప్తు చేసి, నిందితునికి సహకరించిన అతని అమ్మ, అమ్మమ్మను అరెస్ట్ చేశారు. శనివారం అరెస్ట్ వివరాలను గుంటూరు సౌత్ డిఎస్పీ భానోదయ వెల్లడించారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 17 ప్రకారం నేరానికి పాల్పడిన నిందితుడికి ఏశిక్ష వర్తిస్తుందో, అతనికి సహకరించిన వారికి కూడా అదే శిక్ష వర్తిస్తుందని డిఎస్పీ స్పష్టం చేశారు. డిఎస్పీ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంగళాయపాలెంకు చెందిన తల్లిదండ్రులు, అదే గ్రామంలోని స్కూల్లో 10వ తరగతి చదువుతున్న తమ మైనర్ (16 సంవత్సరాలు) బాలిక 2025 అక్టోబర్ 14న సాయంత్రం స్కూలు అయిపోయిన తర్వాత ఇంటికి రాకపోవటంతో 15న పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. మైనర్ బాలిక మిస్సింగ్ కేసు నమోదుచేసి, నల్లపాడు సీఐ వంశీధర్ దర్యాప్తు చేపట్టారు. ఈదర్యాప్తులో వెంగళాయ పాలెంలోని సీసీ కెమెరాలు పరిశీలించగా, ఊరిలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన ఒక సీసీ కెమెరాలో సదరు బాలికను ఇద్దరు వ్యక్తులు ఒక ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని వెళ్లడం గుర్తించారు. నెల్లూరు జిల్లా విడవ లూరు మండలం, అన్నా రెడ్డిపాలెంకు చెందిన గంగపతి బన్నీ, తన స్నేహితుని సహాయంతో బాలికను బలవంతంగా తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని, నెల్లూరు జిల్లాలోని తన సొంత గ్రామానికి తీసుకెళ్లినట్లు పోలీసుల దర్యాప్తు

2లో

భూముల లావాదేవీల్లో తొలగని మందగమనం

వీక్షణం

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగమనం గా సాగుతుంది. రాజధాని ప్రాంతంలో భూ యజ మానులు భారీ గా ధరలు పెంచడం తో ఇతర ప్రాంతాల్లో కొనుగోళ్లు పెరుగుతాయని రియల్టర్లు ఆశించారు. అయితే ప్రభుత్వం మలివిడత భూ సమీకరణ ద్వారా 44 వేల ఎకరాల భూమి ను రాజధాని విస్తరణ కోసం తీసుకుంటామని ప్రకటించడం తో భూ లావాదేవీలు మందగించాయి. ఏ ప్రాంతంలో భూ సమీకరణ జరుగుతుంది. ఏ ప్రాజెక్టు కింద ఏ మండలంలో భూములు సేకరిస్తారో తెలియక రైతులు అయోమయం లో చిక్కుకున్నారు. ఐదు వేల ఎకరాల్లో నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణం పై ఇంతవరకు స్పష్టత రాలేదు. అమరావతి రైల్వే లైన్, అమరావతి ఎక్స్ ప్రెస్ హై వే, ఇతర అభివద్ధి పనులు చేపట్టే విషయం లో ఇంకా స్పష్టత రాలేదు. రాజధానికి అవుటర్ రింగ్ రోడ్డు కోసం ఇప్పటికే 12 గ్రామాల్లో భూ సేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. త్వరలో మరో 12 గ్రామాల్లో త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో మూడు

2లో



అధికారులతో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

పల్నాడులో పర్యాటకం అభివృద్ధి

సాగర్ వద్ద బుద్ధిస్టు హెరిటేజ్ సెంటర్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా


పల్నాడు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి, పర్యాటకులకు వసతుల కల్పనకు అధికారులు కృషి చేయాలని జిల్లా పర్యాటక అభివృద్ధి చైర్మన్-జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లాలో పలు పర్యాటక ప్రాజెక్టుల స్థితిగతులపై, అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ప్రస్తుతం పర్యాటకశాఖ చేపట్టిన అభివృద్ధి పనులు స్వదేశీ దర్శన్‌లో భాగంగా నాగార్జునసాగర్ దగ్గర వరల్డ్ క్లాస్ బుద్ధిస్టుహెరిటేజ్ సెంటర్ ఏర్పాటు, అమరావతి లో ఉన్న 125 అడుగుల బుద్ధుని విగ్రహం ఆధునీకరణ పనుల గురించి, గుత్తికొండ బిలంకు నిర్మిస్తున్న రోడ్డు ప్రస్తుత స్థితి, ఎత్తిపోతల వాటర్ ఫాల్స్ దగ్గర ఏర్పాటు చేస్తున్న జిప్ సైకిల్, జిప్ లైన్ పనులు గురించి వివరాలు తీసుకున్నారు. జరిగింది. పర్యాటక శాఖ అభివృద్ధికి

2లో

భారీగా పెంచిన వర్సిటీ హాస్టల్ ఫీజులు

వసూలు చేసినవి తిరిగి చెల్లించాలని ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్ - రిజిస్ట్రార్‌కు వినతి

ప్రజాశక్తి -ఎఎన్‌యు



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వసతి గృహ డిపాజిట్ ఫీజులను భారీగా పెంచారు. 50శాతం ఫీజులు ఒక్కసారిగా పెంచడంపై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కిరణ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ జి సింహాచలంను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ నాగార్జున యూనివర్సిటీ హాస్టల్ డిపాజిట్ ఫీజు ఒక్కసారిగా 50శాతం అదనంగా పెంచడంతో విద్యార్థులపై పెనుభారం పడుతుందన్నారు. ఫీజులు 2024- 25 విద్యా సంవత్సరానికి హాస్టల్ డిపాజిట్ ఫీజు రూ.12వేలు ఉంటే ఒకసారి దానిని రూ.18 వేలకు పెంచారని ఇది పేద విద్యార్థులకు భారమన్నారు. యూనివర్సిటీ ఉన్నతాధికారులు వారి జీతాలలో 50శాతం తగ్గిస్తే అంగీకరిస్తారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ యూనివర్సిటీలో లేనంత ఎక్కువ డిపాజిట్ ఫీజు మరియు హాస్టల్ ఫీజు ఒక నాగార్జున యూనివర్సిటీ లోనే ఉందని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీలో రూ.11వేలు వెంకటేశ్వర యూనివర్సిటీలో రూ.9 వేలు , మిగిలిన యూనివర్సిటీలో మరింత తక్కువ మాత్రమే ఉన్నాయి అన్నారు. నాగార్జున లో రూ.18వేలు ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన నిధులను అడగటం వదిలేసి విద్యార్థులపై భారాలు మోపడం పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమే అన్నారు. విద్యార్థుల నుండి అధిక ఫీజులు కట్టించుకున్న అధికారులు వెంటనే

2లో



మొక్కలు నాటుతున్న కలెక్టర్

పరిశుభ్రతతోనే వ్యాధుల నుంచి రక్షణ

లాల్‌పురంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, సమాజ పరిశుభ్రత పాటించడం ద్వారానే వ్యాధుల నుంచి రక్షణ పొందుతారని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం లాలుపురంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి, చేతులు శుభ్రపరచుకోవాల్సిన ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులతో కలిసి చేతులు శుభ్రపరుచుకున్నారు. పరిశుభ్రతపై అవగాహన కోసం గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. పొడి వ్యర్థాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్న స్వచ్ఛరథం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో, గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన నగరాలు, గ్రామాలు సాధన

2లో

భారీగా పెంచిన వర్సిటీ హాస్టల్ ఫీజులు

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి విద్యార్థులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా వసతి గృహ గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని ప్రతినెల ఫీజు చెల్లించాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫీజులు పెంచే విషయంలో విద్యార్థులతో సంప్రదింపులు జరపాలని ఏకపక్ష నిర్ణయాలు చేయకుండా విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు జిల్లా అధ్యక్షులు పి పవన్ కుమార్, యూనివర్సిటీ అధ్యక్షులు రోపాస్, రంజిత్ తెలిపారు.

పల్నాడులో పర్యాటకం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

కావలసిన స్థల సేకరణకు సంబంధించి నాగార్జునసాగర్ దగ్గర టెంట్ సిటీ కోసం మరియు బుద్దిస్ట్ అకాడమీ నిర్మించడం గురించి, కొండవీడు ఘాట్ రోడ్ ప్రారంభం దగ్గర పర్యాటక వసతి భవనం నిర్మాణం నిమిత్తం కావలసిన భూమి గురించి రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. అమరావతి పట్టణంలోనిలోని నూనెగుండం చెరువు, కాలచక్ర మ్యూజియం అభివృద్ధికి సమీకరించాల్సిన నిధులు, వాటిని త్వరితగతిన ఆధునికరించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కోటప్పకొండను అభివృద్ధి చేయడం కోసం డీపిఆర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని డీపిఆర్ ని అనుసరించి పర్యాటక శాఖ ద్వారా 'సాస్కి' స్కీం నిధులు కోటప్పకొండ అభివృద్ధి కోసం తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. గుత్తికొండ బిలం పర్యాటక ప్రాంత అభివృద్ధికి సమిష్టి కృషితో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ విజయవాడ డివిజనల్ మేనేజర్ చైతన్య,పర్యాటక శాఖ జిల్లా అధికారి నాయుడమ్మ, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డి ఈ శ్రీనివాసరావు, కోటప్పకొండ ఈఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే వ్యాధుల నుంచి రక్షణ

(మొదటి పేజీ తరువాయి)

దిశగా ప్రభుత్వం 2025 జనవరి నుంచి ప్రతినెల మూడవ శనివారం ఒక థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఈ శనివారం వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత అనే అంశంతో కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విజిబుల్ క్లీన్‌గా తీర్చిదిద్దేందుకు జిల్లాలో ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టడం జరుగుతుందని, గుంటూరు రూరల్ మండలంలో లాల్‌పురంను ఎంపిక చేయటం జరుగుతుందని చెప్పారు. పరిశుభ్రతలో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజలు, అధికారులతో కలెక్టర్ స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ వి.జ్యోతిబసు, డిపిఒ సాయికుమార్, డిఆర్‌డిఎ పిడి విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ కళ్యాణచక్రవర్తి, ఆర్‌డిఒ శ్రీనివాసులు, ఎంపిడిఒ బండి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న సూపరింటెండెంట్, సిబ్బంది

జిజిహెచ్‌లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బందితో స్వచ్ఛ ప్రతిజ్ఞన చేయించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు.అలాగే బహిరంగ మూత్రవిసర్జన వల్ల వచ్చే ప్రమాదాల గురించి తెలియజేశారు. దీని వల్ల వ్యాధులు ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తాయని చెప్పారు. చేతులు శుభ్రం చేసుకోవటం ఎంత అవసరమో ఇన్ఫెక్షన్ కంట్రోల్ సిబ్బంది హ్యాండ్ వాష్ యొక్క పద్ధతుల్ని నర్సింగ్ సిబ్బందికి, విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో సుధారాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

సిఐటియు జిల్లామహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి


ఫారెస్ట్ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా నివాసాలు ఉంటున్న రెండు వేల కుటుంబాల వారికి కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వాధికారులు మౌలిక సౌకర్యాలు కల్పించాలని, రోడ్లు, డ్రెయినేజీ తక్షణమే ఏర్పాటు చేయాలని సిఐటియు తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు, శనివారం సీఐటీయూ గుంటూరు జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఫారెస్ట్ ప్రాంతంలోని నులకపేట ఎమ్మెల రామయ్య కాలనీలో ప్రచారం నిర్వహించారు. దుర్గారావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు ఉన్నారని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా మహాసభలకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా నాయకు రాలు కె.లక్ష్మి, వేణు, ప్రసాద్,ఎం మల్లేశ్వరి, హసీనా, లక్ష్మి, దుర్గారావు, వెంకన్న, రాము పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లిఅనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన

సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు శనివారంపంపిణీ చేశారు.13 వ వార్డ్ కి చెందిన వడ్ల హుస్సేన్ పీరా రూ.1,50,906, రూపాయలు,17వవార్డ్ కి చెందిన కోరుకుండ చైతన్యపాత్ర కి రూ. 40,360, 18 వ వార్డ్ కి చెందిన మోకా దుర్గాప్రసాద్ కి రూ.31,759చెక్కులను అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇట్టా పెంచలయ్య, ఇట్టా భాస్కర్, కాటాబత్తిన నిర్మల, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉయ్యాలశ్రీనివాసరావు, కోయ్యగూర మల్లేశ్వరరావు, తురక దుర్గారావు, చింకా శ్రీనివాసరావు, బుర్రముక్కు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నేడు వెరికోస్ వెయిన్స్, వ్యాస్కులర్ వ్యాధులపై ఆరోగ్య సభ

ప్రజాశక్తి - గుంటూరు

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అరండల్‌పేట 15/1, కుబేరా టవర్స్‌లోని సంస్థ కార్యాలయంలో వెరికోస్ వెయిన్స్, వ్యాస్క్యులర్ వ్యాధులపై ఆరోగ్య సభ నిర్వహిస్తున్నట్లు అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి తెనాలి

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్ కఅష్ణుని గుడి వద్ద వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శనివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కొనసాగించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గన్నారు. ప్రజల నుంచి సంతకాలను సేకరించారు. సంతకాల సేకరణకు విద్యార్థుల నుంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటించేందుకే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నుంచి నిట్ట బాలు, నూకతోటి అభిషేక్, దర్శి రవితేజ, నలుకుర్తి ఉదయ్ కాంత్, ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, దూల మణికంఠ, వాగోలు అభి, పాముల అనుదీప్ సాయికిరణ్, విజయ్, రాఘవ, నాగమల్లేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

కోడి పందాల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి తెనాలి

కోడిపందాలు ఆడుతున్న వారిని, నిర్వాహకులను రూరల్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం రూరల్ గ్రామం కొలకలూరులో కోడిపందాలు నిర్వహిసన్నారు సమాచారంతో పోలీసులు దాడి చేశారు. నిర్వహాకులైన ఐతానగర్, అంగలకుదురుకు చెందిన ఇద్దరిని పందాలు ఆడుతున్న మరో ముగ్గురిని అరెస్ట్ చేసి రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు



రోగులకు పండ్లు పంపిణీ

ప్రజా శక్తి పెదకూరపాడు

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు శనివారం పండ్లను పంపిణీ చేశారు.పెదకూరపాడు నియోజకవర్గ తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు, పెదకూరపాడు మండల తెలుగు యువత క్రియాశీలక నాయకులు లింగంగుంట్ల గ్రామానికి చెందిన గంగినేని వెంకటేశ్వర్లు(చిన్న) జన్మదిన వేడుకలు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు, మందులు పంపిణికి వీలుగా ఓపి చీటీలు, స్టేషనరీని సమకూర్చారు. రోగులు, ఇన్ పేషెంట్లకు పండ్లు, రొట్టె పంపిణీ చేశారు. లింగంగుంట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఆసుపత్రిలో స్టేషనరీ అందించిన గంగినేని చిన్నాకు వైద్య సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్ శాలువాతో సత్కరించారు. కేకును ఏర్పాటు చేసి చిన్నా చేత కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు వడ్లమూడి చిన్న, తెలుగు యువత నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి, పెదకూరపాడు మండల తెలుగు యువత నాయకులు గల్లా శివ, ఏటుకూరి అరవింద్, బోడపాటి నాని పాల్గొన్నారు.

భూముల లావాదేవీల్లో తొలగని మందగమనం



రాజధానుల పేరుతో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో భూముల క్రయవిక్రయాలు మందగించాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లావాదేవీలు పెరుగుతాయని గత ఏడాది కన్నా ఈ ఏడాది భారీగా తగ్గాయి. . రాజధానికి అనుబంధంగా ఔటర్ రింగు రోడ్డు, అమరావతి - అనంతపురం ఎక్స్ ప్రెస్ హైవే, హైదరాబాదు- విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే, అమరావతికి రైల్వే లైను, అమరావతి లో అంతర్జాతీయ విమానాశ్రయం, రాజధాని విస్తరణ పేరుతో మరో 44 వేల ఎకరాల భూమిని సమీకరణ ద్వారా ప్రభుత్వం రైతుల నుంచి తీసుకుంటుందని ప్రచారం జరగడం తో రెండు జిల్లాల పరిధిలో క్రయ విక్రయాలు ఊపందుకుంటాయని ఆశించగా పరిస్థితి తారుమారైంది. మరోవైపు రాజధాని ప్రాంతంలో కూడా భూముల లావాదేవీలు గతంలో కన్నా తగ్గాయి. రాజధాని పరిధిలోని మందడం, తుళ్ళూరు, ఆనంతవరం సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో లావాదేవీల్లో మందగమనం కొనసాగుతోంది. తాజా రాజధాని అమరావతిలో అభివద్ధి పనులు వేగం పుంజుకోవడం తో పాటు రెండు జిల్లాల పరిధిలోకి పలు ప్రాంతాల్లో కొన్ని ప్రాజెక్టులు వస్తున్నాయన్న సమాచారంతో భూములు, ప్లాట్స్ కొనుగోలు కి బేర సారాలు జరిగినా సేకరణ, సమీకరణ పై ఇంతవరకు స్పష్టత రాలేదని అందువల్ల లావాదేవీ లు ఊపందుకోవడం లేదని చెబుతున్నారు. కొన్ని చోట్ల బయానా ఒప్పందాలు జరుగుతున్నాయి. ఇదే సమయంలో పలు గ్రామాల్లో అనధికార లే అవుట్లు వెలుస్తున్నాయి. రాజధాని బయట భారీగా వ్యాపారం జరిగితే తమ పరిస్థితి ఏమిటని అమరావతి గ్రామాల రైతులు సి.ఆర్.డి.ఎ.అధికారుల పై వత్తిడి తేవడం తో పలు గ్రామాల్లో అధికారులు అనధికార లే అవుట్లు ను కూల్చివేశారు. మారిన పరిస్థితులో మళ్ళీ %ఖ% అధికార లే అవుట్లు వెలుస్తున్నాయి. సి ఆర్ డి అధికారులు చేరువేరు పనులు పై బిజీగా ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇబ్బడి ముబ్బడి గా లే అవుట్లు వేస్తున్నారు. వీటికి అనుమతి లేకున్నా త్వరలో వస్తుందని నమ్ముతున్నారు. పల్నాడు జిల్లాలో లే అవుట్లు ఎక్కువగా వెలిశాయి . కానీ లావాదేవీలు నామ మాత్రం గానే ఉన్నాయి. భూ యజమానులు వ్యాపారులు ధరలను భారీగా పెంచడం వల్ల %శ్రీ%సామాన్య ప్రజలు భూములు కొనుగోలు చేసే అవకాశం లేకుండా పోయిందని సర్వత్రా ఆసక్తికరంగా చర్చ జరుగుతోంది.

పోక్సో కేసులో నిందితులు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

లో తెలిసింది. ప్రధాన నిందితుడు బన్నీని అక్టోబర్ 20న అరెస్ట్ చేశారు. ఈ ఏడాది మేనెలలో తమ బంధువుల వివాహం కోసం ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెం గ్రామానికి వెళ్లగా అక్కడ నిందితుడైన బన్నీకి, మైనర్ బాలికకు పరిచయం ఏర్పడింది. బన్నీ బాలిక తమ్ముడి దగ్గర నుంచి ఆమె ఫోన్ నెంబరు తీసుకొని తరచుగా ఫోన్‌చేస్తూ ప్రేమిస్తున్నాను అని..పెళ్లి చేసుకుంటానని చెప్తూ ఉన్నాడు. ఈ క్రమంలోనే అక్టోబర్ 14న నెల్లూరు నుండి వెంగళాయపాలెం స్కూల్ వద్దకు వచ్చి బాలికను బలవంతంగా తీసుకెళ్లారు. అక్కడ నిందితుడి అమ్మ అయిన సుబ్బమ్మ, అమ్మమ్మ పద్మమ్మ ఆరాత్రి అమ్మాయిని వాళ్ళ ఇంట్లోనే అట్టిపెట్టుకొని, మరుసటి రోజు ఒక పసుపు కొమ్ముతో కూడిన పసుపు తాడును నిందితుడికి ఇచ్చి అమ్మాయి మెడలో కట్టాలని చెప్పగా నిందితుడు వారి ప్రోద్బలంతో వారి సమక్షంలో బాలిక మెడలో కట్టాడు. మైనర్ బాలిక భయంతో నేను మా ఇంటికి వెళ్లి పోతాను అని చెప్పగా ఇప్పుడు మీరిద్దరూ భార్యాభర్తలు అయ్యారని, ఆరోజు రాత్రి వారిద్దరిని ఒకే గదిలోకి పంపించగా నిందితుడు మైనర్ బాలికపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక ఏడవటంతో బాలికను నెల్లూరు జిల్లాలోని తన ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై తీసుకొచ్చి వెంగళాయపాలెంలో విడిచిపెట్టి వెళ్లినట్లు డిఎస్పీ తెలిపారు. ఇంటికి చేరుకున్నాక బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పగా ఆమె తల్లి యొక్క ఫిర్యాదు మేరకు సౌత్ డిఎస్పి విచారణ జరిపి నిందితుడి అమ్మ, అమ్మమ్మను, స్నేహితుడిని నిందితులుగా చేర్చారు. నిందితుడి అమ్మ, అమ్మమ్మను అరెస్ట్ చేయగా, అతని స్నేహితుడు పరారీలోఉన్నాడని డిఎస్పీ తెలిపారు.

మరో కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

దారులకు నోటీసులు ఇచ్చి రికవరీ చేపట్టినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా సిబ్బంది విధులకు హాజరయ్యే విధానంలో కూడా అలసత్వాన్ని తనిఖీ బందం గుర్తించారు. ఈ పరిణామాలపై ట్రెజరీ అధికారులను నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించారు.

గతంలో కూడా పలు అవకతవకలు

తెనాలి సబ్ ట్రెజరీ కార్యాలయం గతంలో కూడా పలు అవకతవకలకు జరిగాయి. కార్యాలయంలో పనిచేసిన ఉద్యోగి కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులను తన సొంత ఖాతాలోకి జమ చేసుకొని రాజభోగం వెలగబెట్టాడు. ఆ ఘటనలో రికవరీ సంగతి పక్కన పెడితే ఉద్యోగిని, అతనికి సహకరించిన అధికారిని సస్పెండ్ చేశారు. అలాగే చనిపోయిన పింఛనుదారు బతికున్నట్లుగా సంవత్సరాల తరబడి పింఛను డ్రా చేసిన వైనం కూడా వెలుగు చూసింది. వీటన్నిటిని మించి ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, పెన్షన్ దారులకు సంబంధించిన వివిధ పనులకు కమిషన్లు తీసుకుంటున్నారన్న ఆరోపణలతో గతంలో ఏసీబీ దాడులు కూడా జరిగాయి. పలుమార్లు సబ్ ట్రెజరీ అధికారుల పనితీరుపై ఆరోపణలు వస్తున్నా అధికారుల తీరులో ఏ మాత్రం మార్పు లేదు.

అదనపు చెల్లింపులు రికవరీ చేస్తున్నాం

-శ్రీరామచంద్రమూర్తి, ఏ టి ఓ, తెనాలి

ఇటీవల ట్రెజరీ కార్యాలయంలో వార్షిక తనిఖీలు జరిగిన మాట వాస్తవమే. తనిఖీలలో రూ.19 లక్షలు అదనపు చెల్లింపులను తనిఖీ బందం గుర్తించింది. అయితే ఆరుగురు పింఛనుదారులకు నగదు జమైనట్లు గుర్తించాం. వారికి నోటీసులు ఇచ్చాం. ఇప్పటికే రూ.10 లక్షలు రికవరీ చేసాం. మిగిలిన సొమ్మును రాబడుతున్నాం. వాస్తవానికి సి ఎఫ్ ఎం ఎస్ బిల్లుల జనరేషన్లో పొరపాటు జరిగింది.

వ్యభిచార ముఠా అరెస్టు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో వ్యభిచారం జరుగుతోందనే అనే సమాచారంతో సిఐ టి.పి. నారాయణస్వామి ఆదేశం ప్రకారం శనివారం విజయ భాస్కర్ నగర్‌లో దాడి చేసి వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వాహకురాలు, ఇద్దరు మహిళలను, ఇద్దరు పురుషులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి నగదు, కండోమ్ ప్యాకెట్లు స్వాధీన పంచుకున్నట్లు ఎస్సై మీరజ్ తెలిపారు. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

అబ్జర్వేషనల్ విజిట్ కార్యక్రమం

ప్రజాశక్తి - అమరావతి

ఎఎన్‌యు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ , సోషల్ వర్క్ విద్యార్థులు తమ విద్యా విధానంలో భాగంగా విజయవాడలోని వాసవ్య మహిళా మండలిలో అబ్జర్వేషనల్ విజిట్ కార్య క్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా వాసవ్య మహిళా మండలి అధ్యక్షులు డాక్టర్ బి. కీర్తి మాట్లాడుతూ సంస్థచారిత్రక ఆవిర్భావాన్ని, సంస్థ అందించే వివిధ రకాలైన సేవలను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు సోషియాలజీ, సోషల్ వర్క్ కెరీర్ పట్ల అవలంబించవలసిన నైపుణ్యాభివృద్ధి గురించి విద్యార్థులకు చెప్పారు. సంస్థ ప్రతినిధి జీ. రామాంజ నేయులు మాట్లాడుతూ సంస్థ పనితీరు గురించి విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రొఫెసర్ సరస్వతి రాజు, విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. త్రిమూర్తులు, డాక్టర్ పి. రాజ్ కుమార్, డాక్టర్ ఎస్ రాజశేఖర్ , రీసెర్చ్ స్కాలర్స్,నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమని పెదకూరపాడు ఎంపీడీవో సాయి లీల అన్నారు. మండలంలోని తాళ్లూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా పరిశుభ్రతపై చేయవలసిన పనులు గురించి వివరించారు. మానవహారం నిర్వహించారు. ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కష్టయ్య, పంచాయతీ కార్యదర్శులు, మెడికల్ ఆఫీసర్లు, అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

ంజనరల్ నోటీసు

BEFORE THE HON□BLE ADDL. SENIOR CIVIL JUDGE COURT: AT TENALI

I.P.No:64/2025

Between:-

Syed Baji ...Petitioner

And

1.Kalle Anjali
2. Naredla Chandra Reddy
3. Syed Haseena
4.Shaik Sameevulla
5.Official Receiver, Guntur ..Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది.17-11-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా:17-11-2025

M.P.Bhimeswar,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.**9133331157.**

నోటీసు

మహారాజశ్రీ తెనాలి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం.872/2022

బిట్వీన్:

Manukonda Venkata Reddy,
S/o Basivi Reddy, Kollipara ...వాది

ఎదిరి

Taidala Arjuna Rao ...ప్రతివాది

To
Taidala Arjuna Rao, S/o. Nagamalli, age 35 years, Mechanical Lab Assistant, C/o Vignan Lara Institute of Technology & Sciences, Vadlamudi Village, Chebrolu Mandal, Guntur Dist.

పై నెంబరు దావాలో మీకు శ్రీకోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది.2-12-2025 తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా:2-12-2025

ఎన్.వి.మహేశ్వరరావు, వాది తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.**9676158237.**

GENERAL NOTICE

IN THE COURT OF THE HON□BLE ADDL. SENIOR CIVIL JUDGE ::TENALI

Detor I.P.No:63/2025

Between:-

Kodali Venkata Sowbhagya Lakshmi ...Petitioner

And

1.Dasari Srikanth
2..Dasari Saroja
3.Sk.Naseer Ahned
4.Official Receiver, Guntur ..Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది.18-11-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా:18-11-2025

Ala Vijaya Kumari,
పిటీషనర్ తరపు అడ్వకేట్, తెనాలి,
సెల్ నెం.**9133331157.**

వేలం ప్రకటన

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెం. 13/2021 ఇన్ ఒ.యస్.నెం. 331/2019

బిట్వీన్:

తాడిబోయిన గంగమ్మ ....డి. హెచ్. ఆర్.

మరియు

మాదాసు శాంతకుమారి వగైరా ...జె.డి. ఆర్స్

పై నెంబరు ఇ.పి.లో యిస్తీహారు జారీ కాబడి, జప్తు ఖాయమైన జె.డి.ఆర్.తాలుకు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలంవేయుటకు శ్రీ కోర్టు వారు **ది.29-11-2025**కి వాయిదావేసినారు. కావున వేలంపాటలో పాల్గొనదలచిన వారు **ది.29-11-2025**న **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట జరుగు వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. మరిన్ని వివరములకు డి.హెచ్.ఆర్. తరపు లాయరు గారిని గాని లేదా శ్రీ కోర్టు వారి నాజరు గారిని గాని సంప్రదించగలరు.

Schedule: Guntur Dt., Guntur Sub-Dt., within the limits of Guntur Municipal Corporation area, not yet town surveyed, Guntur(V), D.No.190/F an extent of Ac. 2.49 cents, out of which an extent of Ac. 0.49 cents and out of which an extent of 329.2/3 Sq. yards out of which western side an extent of 68.65 Sq. yards of site and R.C.C. Dhaba house bounded by: (Door No.7-19-160/5), **East:**Property belongs to Aruna Kumari,40.6 ft,**South:**Municipal Corporation Road,15.0ft. **West:** Property belongs to R.C.M.,40.6ft., **North:**Property belongs to Ala Veeraiah and his sons,15.6ft. Within these boundaries an extent of 68.65Sq.yards or equivalent to 57.39Sq.mtrs of site, in which R.C.C. Dhaba house with all its doors, windows, electricity consumer connection and its deposit also.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

డి. హెచ్. ఆర్. విలువ: **Rs. 25,00,000/-**

అమీనా విలువ: **Rs. 80,00,000/-**

వేలం తేది: **29-11-2025.**

పసుపులేటి శ్రీనివాస రావు, తోట శ్రీనివాస రావు,
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్స్, కన్నా వారి తోట 5వలైను,గుంటూరు.

SUIT SUMMONS

IN THE COURT OF THE I ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION) : GUNTUR

O.S. No. 197 / 2023

Between:

Union Bank of India, (e-Andhra Bank), Brindavan Gardens Branch, Brindavan Gardens, Guntur city Rep. By its Branch Manager. ...Plaintiff

And

M/s.Mahalakshmi Vaddera, Co-Operative Society Federation Ltd. & Others ...Defendants

To,

D-1:M/s.Mahalakshmi Vaddera, Co-Operative Society Federation Ltd. (Borrower), R/o. Dr.No. 19-12-64, LR Colony, Sangadigunta, Guntur-522003.

D-2:Challa Adilakshmi, D/o.Naga Raju, R/o. Dr.No. 19-12-64, LR Colony, Sangadigunta, Guntur-522003.

D-3:Battula Chandra, D/o. Suresh, R/o. Dr.No.19-12-68, LR Colony, Sangadigunta, Guntur-522003.

D-4:Battula Rama Devi, D/o.Srinivas, R/o. Dr.No. 19-12-55,LR Colony, Sangadigunta, Guntur-522003.

D-5:Bandi Koteswari, W/o. Srinu,R/o. Dr.No.19-12-55, LR Colony, Sangadigunta, Guntur-522003.

D-6:Bathula Chandra, D/o.Koteswara Rao, R/o. Dr.No.19-12-62, LR Colony, Sangadigunta, Guntur-522003.

D-7:Batthula Santhi,D/o.Nageswara Rao, R/o. Dr.No.19-12-32, LR Colony, Sangadigunta, Guntur-522003.

D-8:Upputala Koteswari,D/o.Naga Raju,R/o. Dr.No.19-12-54, LR Colony, Sangadigunta, Guntur-522003.

D-9:Battula Adilakshmi, W/o. Battula Galaiah, R/o.Dr.No.19-12-59, LR Colony, Sangadigunta, Guntur-522003.

D-10:Bandi Ramanjamma, D/o. Nageswara Rao, R/o.Dr.No.19-12-55, LR Colony, Sangadigunta, Guntur-522003.

పై నెంబరు దావాలో వాది బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసుకొనియున్నారు. సదరు దావాలో 1 to 10 ప్రతివాదులైన మీకు కోర్టు సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చిఉన్నారు.కావున పైనఉదాహరించిన 1 to 10 ప్రతివాదులు **ది.28-11-2025**న **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట మీరు గాని, మీ ప్లీడరు గారు గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

యస్. పద్మజ, వాది తరపు అడ్వకేట్,
3/1 అరండల్‌పేట, గుంటూరు, సెల్ : 93473 79593

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, ఎ.ఆర్.బి. విజయవాడ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1) మెస్సర్స్ ఎస్‌వివిహెచ్ లాజిస్టిక్స్,** డి.నెం. 42-12-3/4, టి-1, మైథిలి అపార్ట్‌మెంట్, సీతారామనగర్, పటమటలంక, విజయవాడ. **అడ్మిన్ ఆఫీస్ : మెస్సర్స్ ఎస్‌వివిహెచ్ లాజిస్టిక్స్,** షాపు నెం. 8, పుష్కర కాంప్లెక్స్, లారీ స్టాండ్, భవానీపురం, విజయవాడ. **శ్రీ కొట్టూరు సునీల్,** తండ్రి : విజయకుమార్ (పార్టనర్), ఫ్లాట్ నెం. 102, ఫస్ట్ ఫ్లోర్, 'వైజయంతి నిలయం' హెచ్.నెం. 8-3-315/ 6/6ఎ/6బి, ప్లాట్ నెం. 5, మారుతీనగర్, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ. **శ్రీ ఈదర లెనిన్ బాబు,** తండ్రి : సాంబశివరావు (పార్టనర్), ఫ్లాట్ నెం. 401, ఎలైట్ హైట్స్, ఎల్ఐసి కాలనీ, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి -500008. **హామీదారులు : 1) శ్రీ కొట్టూరు సునీల్,** తండ్రి : విజయ కుమార్ (పార్టనర్), ఫ్లాట్ నెం. 102, ఫస్ట్ ఫ్లోర్, 'వైజయంతి నిలయం' హెచ్.నెం. 8-3-315/6/6ఎ/6బి, ప్లాట్ నెం. 5, మారుతీనగర్, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ. **2) శ్రీమతి కొట్టూరు అమీష,** భర్త : సునీల్, ఫ్లాట్ నెం. 102, ఫస్ట్ ఫ్లోర్, 'వైజయంతి నిలయం' హెచ్.నెం. 8-3-315/6/6ఎ/6బి, ప్లాట్ నెం. 5, మారుతీనగర్, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ. **3) శ్రీమతి గన్నె విజయలక్ష్మి,** భర్త : వెంకటరత్నం (లేటు), డి.నెం. 8-3-222/సి/1/36 (ఎ-32), వార్డు నెం. 8, బ్లాక్ నెం. 3, లక్ష్మీ నగర్ కాలనీ (పాత లేఅవుట్), మధురానగర్ (కొత్త లేఅవుట్), యల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ. **4) శ్రీమతి ఈదర సునీత,** భర్త : లెనిన్ బాబు, ఫ్లాట్ నెం. 401, ఎలైట్ హైట్స్, ఎల్ఐసి కాలనీ, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి -500008. వార్లు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 2,64,11,190.99/- (అక్షరాలా రెండు కోట్ల అరవై నాలుగు లక్షల పదకొండు వేల నూట తొంభై రూపాయల తొంభై తొమ్మిది పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 26-08-2025 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **తేది. 13-11-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 2,64,11,190.99/- (అక్షరాలా రెండు కోట్ల అరవై నాలుగు లక్షల పదకొండు వేల నూట తొంభై రూపాయల తొంభై తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగి యుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, తెనాలి రెవెన్యూ జిల్లా, తెనాలి మున్సిపల్ ఎక్స్‌టెన్షన్ ఏరియా, తెనాలి గ్రామ డి.నెం. 291/6, సబ్ డివిజన్ తర్వాత ఆర్.ఎస్.నెం. 291/6ఎ వద్ద ఎకరా 0.32 1/2 సెంట్లు లేదా 1573.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్. ఆస్తికి యజమాని పేరు : శ్రీమతి ఈదర సునీత, భర్త : లెనిన్ బాబు (రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1199/2014, తేది : 29-03-2014) **సేల్ డీడ్ ప్రకారం హద్దులు : తూర్పు :** పంటకాలువ, **పడమర :** ఈదర రాజమల్లు గారి ఆస్తి, **ఉత్తరం :** తల్లూరి నాగేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం :** పంటకాలువ.

తేది : 13-11-2025 — **అధీకృత అధికారి,**
స్థలం : విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి**

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 101-105, మొదటి అంతస్తు, బి-వింగ్, శివ ఛాంబర్స్, సెక్టార్ 11, సిబిడి బేలాపూర్, నవీ ముంబై.
రిజిస్టర్డ్ ఆఫీస్: డోర్ నెం. 14-ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్: డోర్ నెం: 14-1-1323, మొదటి అంతస్తు , ఐసిఐసిఐ బ్యాంక్ పైన, శాంతి నగర్, మెయిన్ రోడ్డు, మాచర్ల, గుంటూరు జిల్లా-522426.

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనలతో చదువకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు **'శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్'** (గతంలో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే **ది. 23.05.2025** నాడు నిర్మాణాత్మకంగా / భౌతికంగా (ఏది వర్తిస్తుందో అది) స్వాధీన పర్చుకోబడినవి సదరు సెక్యూర్డ్ క్రెడిటార్ నుండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క మిగతా బకాయి **రూ. 1,32,36,509/-** (అక్షరాలా ఒక్క కోటి ముప్పై రెండు లక్షల ముప్పై ఆరు వేల ఐదు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది లానే"** ప్రాతిపదికన విక్రయించబడును. ఋణగ్రహీతలు: **1. శ్రీమతి మడసు భారతి,** భర్త: ఎం. నరసింహారావు, డోర్ నెం: 13-2-54, దాసరి బావి వీధి, మాచర్ల (పోస్ట్ మరియు మండలం), పల్నాడు జిల్లా-522426. **2. షేక్ మోహిద్దీన్,** తండ్రి: షేక్ బుడె సాహెబ్, డోర్ నెం: 11-1-385/1, మాచర్ల (పోస్ట్ మరియు మండలం), పల్నాడు జిల్లా-522426.

రిజర్వు ధర: రూ. 41,00,000/- (అక్షరాలా నలభై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే)
మరియు ధరావత్తు ధర: రూ. 4,10,000/- (10%)
వేలం తేది మరియు సమయం: 16.12.2025, ఉ. 11.00 గం.లకు

ఆస్తి యొక్క వివరములు (4241/2010 & 4081/2010): పల్నాడు జిల్లా, మాచర్ల సబ్ డివిజన్, మాచర్ల మున్సిపల్ ఏరియాలోని బ్లాక్ నెం.14, డోర్ నెం. 14-2-413 సమీపంలో, డోర్ నెం.1092, 1158/3ఎ & 1159/ఎ లో గల విస్తీర్ణం ఎకరా 4.44 సెంట్లు. ప్రత్యేకంగా క్రింది హద్దులలో ఉన్న 677.6 చదరపు గజాల ఖాళీ స్థలం: **తూర్పు:** 30 లింకుల వెడల్పు గల బజారు - 79 లింకులు, **దక్షిణం:** ఏ. భ్రమా రెడ్డికి చెందిన స్థలం - 180 లింకులు, **పడమర:** 30 లింకుల వెడల్పు గల బజారు - 77 లింకులు, **ఉత్తరం:** గుమ్మడి వాణి గారికి చెందిన ఆస్తి - 180 లింకులు. ఈ హద్దుల మధ్య 677.6 చదరపు గజాల ఖాళీ స్థలం. రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ప్రకారం, సదరు ఆస్తి విస్తీర్ణం 677.6 చదరపు గజాలు అయితే, ఒక ప్రైవేట్ వాల్యూయర్ నిర్వహించిన భౌతిక పరిశీలనలో, వాస్తవ భూమి విస్తీర్ణం 624 చదరపు గజాలు మాత్రమే ఉన్నట్లు కనుగొనబడింది. 53.6 చదరపు గజాల తేడా రోడ్డు విస్తరణ కారణంగా భూమి తగ్గింపుకు గురైనది. తదనుగుణంగా, ప్రస్తుతం ఆస్తి యొక్క వాస్తవ విస్తీర్ణం 624 చదరపు గజాలు.

వేలం యొక్క వివరణాత్మక నియమ & నిబంధనల కొరకు బ్రాంచి ఆఫీస్‌ను సందర్శించగలరు.
వేలం వేయు ప్రదేశం: డోర్ నెం: 14-1-1323, మొదటి అంతస్తు , ఐసిఐసిఐ బ్యాంక్ పైన, శాంతి నగర్, మెయిన్ రోడ్డు, మాచర్ల, గుంటూరు జిల్లా-522426. మొబైల్ నెం. 9885306999.

తేది: **12.11.2025** — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మాచర్ల, పల్నాడు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, ఎ.ఆర్.బి. విజయవాడ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1) మెస్సర్స్ శ్రీ మనశ్విని ఎంటర్‌ప్రైజెస్,** డి.నెం. 54-19-20, జయప్రకాశ్ నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520008. **2) శ్రీ ఈదర లెనిన్‌బాబు,** తండ్రి : సాంబశివరావు (ప్రొప్రయిటర్), ఫ్లాట్ నెం. 401, ఎలైట్ హైట్స్, ఎల్ఐసి కాలనీ, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి -500008. **హామీదారులు : 1) శ్రీ ఈదర లెనిన్‌బాబు,** తండ్రి : సాంబశివరావు (ప్రొప్రయిటర్), ఫ్లాట్ నెం. 401, ఎలైట్ హైట్స్, ఎల్ఐసి కాలనీ, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి -500008. **2) శ్రీమతి ఈదర సునీత,** భర్త : లెనిన్ బాబు, ఫ్లాట్ నెం. 401, ఎలైట్ హైట్స్, ఎల్ఐసి కాలనీ, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి -500008. వార్లు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 1,69,02,921.37/- (అక్షరాలా ఒక కోటి అరవై తొమ్మిది లక్షల రెండు వేల తొమ్మిది వందల ఇరవై ఒక్క రూపాయి ముప్పై ఏడు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 03-09-2018 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **తేది. 13-11-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 1,69,02,921.37/- (అక్షరాలా ఒక కోటి అరవై తొమ్మిది లక్షల రెండు వేల తొమ్మిది వందల ఇరవై ఒక్క రూపాయి ముప్పై ఏడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగి యుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, సీకూరు గ్రామ పంచాయితీ, సలపాడు గ్రామం, డి.నెం. 841 వద్ద 6364 చ॥గ॥లు లేదా ఎకరా 1.31 1/2 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. ఆస్తికి యజమాని పేరు : శ్రీ ఈదర లెనిన్ బాబు, తండ్రి : సాంబశివరావు (పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 7670/2010, తేది : 22-11-2010) **డీడ్ ప్రకారం హద్దులు : తూర్పు :** మన్నె శ్రీరాములు గారి ఆస్తి, **పడమర :** ఐటమ్ నెం. 3 కి చెందిన ఈ-షెడ్యూల్ ఆస్తి, **ఉత్తరం :** ఆర్ & బి రోడ్డు, **దక్షిణం :** సింహాద్రి నరసింహారావు గారి ఆస్తి.

తేది : 13-11-2025 — **అధీకృత అధికారి,**
స్థలం : విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి**



ఎన్‌సిసి కేడెట్లను అభినందిస్తున్న కలెక్టర్ కృతిక శుక్లా

ఎన్‌సిసి క్యాడెట్లకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ తరుపున ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్ (ఏఐటీఎస్.సి)-2025లో ప్రతిభ కనబరిచిన నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్లను కలెక్టర్ కృతిక శుక్ల, జిల్లా రెవి న్యూ అధికారి ఏ.మురళి సత్కరించి, మెమెంటోలు అంద జేశారు. ఏఐటీఎస్‌సి భారతదేశ ఎన్‌సిసి నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి సైనిక శిక్షణ క్యాంపుల్లో ఒకటని, యువతలో క్రమశిక్షణ, ధైర్యం, నాయ కత్వం, జాతీయ సేవాభావాన్ని పెంపొందించడం ఈ క్యాంప్ ప్రధాన లక్ష్యమన్నారు. పల్నాడు జిల్లా నుండి నరసరావు పేట ఇంజ నీరింగ్ కళాశాలకు చెందిన సిహెచ్.మణి కుమార్, పి.లిఖిత నందిని ఎంపికవ్వడం తమ కళాశాల గౌరవాన్ని మరింత పెంచిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటే శ్వర్లు అన్నారు. కళాశాల ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్ బాబును అభినందించారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం

ప్రజాశక్తి - నరసరావుపేట

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బంది కలిసి శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రపరిచారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లోపల ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎస్పీ కష్ణారావు పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. వెల్ఫేర్ ఆర్ఐ ఎల్.గోపీనాథ్, పోలీస్‌స్టేషన్ అధికారులు ఏ.ఆర్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పర్సనల్ అండ్ కమ్యూనిటీ హైజీన్ అవగాహన ర్యాలీ స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం నుంచి పల్నాడు రోడ్డులోని అన్నా క్యాంటీన్ వరకు నిర్వహించి ర్యాలీ అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఎవఓవ-ష్ఘు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నాయకత్వంలో స్వచ్ఛభారత్ మిషన్‌ను స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రగా విస్తరించి, ప్రతి గ్రామం, ప్రతి పట్టణం స్వచ్ఛంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, అధికారులు, కూటమి నాయకులు, విద్యార్థులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

ప్రజాశక్తి - మాచర్ల

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించికపోతే కఠిన చర్యలు తీసుకొంటామని పట్టణ సిఐ టి. వెంకటరమణ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా సీఐ టి.వెంకటరమణ పట్టణంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ గురించి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన యెడల వాటి ఫైన్ వివరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని ప్రజలకు, ట్రాఫిక్‌కు అసౌకర్యం కల్పించవద్దని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐలు వెంకటరావు, అనంతకృష్ణ పాల్గొన్నారు.

బోరు నీరు గరళం.. తాగితే హానికరం

అనారోగ్యానికి గురవుతోన్న ప్రజలు
పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - వినుకొండ

బొల్లాపల్లి మండలం కనుమల చెరువు పంచాయతీ పరిధిలోని చేతి పంపు నీరు కలుషితమై ప్రజలకు హానికరంగా మారింది. గ్రామంలో చెరువు, రక్షిత మంచినీటి పథకం, గ్రామానికి పైపులైను ఉంది కానీ ఏళ్ల తరబడి మరమ్మత్తుకు నోచుకోక గ్రామ ప్రజలకు దాహార్తి తీర్చలేని పథకంగా మారింది. కనుమల చెరువు గ్రామ ప్రజలు కేవలం గ్రామంలోని బోర్ల మీద ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామ ప్రధాన కూడలిలో సుమారు 100 కుటుంబాలకు, నిత్యవసరాలు, తాగు నీటి సమస్యను తీర్చే బోరు ద్వారా 15 రోజులుగా కలుషిత నీరు వస్తోంది. నల్లగా, నీటి మీద నురగ, దుర్గంధంతో వస్తున్నాయి. ఈ నీరు స్నానం చేయటానికి కూడా పనికిరావడం లేదు. ఈ నీటితో గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్యవ సాయ బావి నుంచి ప్రజ లు బిందెలతో మోసు కునే పరిస్థితి నెలకొంది. సమస్య పరిష్కరిం చాలంటూ గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి, ఎంపీడీవోల దృష్టికి తీసుకువెళ్లినా నేటికీ సమస్య



నురగా వస్తున్న నీరు



పని చేయని బోరు

పరిష్క రించలేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బోరుకు మరమ్మత్తులు చేసి నీరు అందించాలని కోరుతున్నారు. అలాగే ఊరిలో నిరుపయోగంగా ఉన్న రక్షిత మంచినీటి పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించి, నూతన పైపులైను వేయించి తాగునీరు సరఫరా చేయాలని పాలకు లను, అధికారులను కోరుతున్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించండి
జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని ఏపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలకు కలెక్టర్ కతికా శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సూచించారు. నరసరావుపేట మండలం పెద్ద తురకపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి జన్ జాతీయ గౌరవ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే రెసిడెన్షియల్ స్కూలు పరిసరాలను పరిశీలించారు. పిల్లలకి చేతులు కడుక్కోవడం, శుభ్రంగా ఎలా ఉండాలో నేర్పించారు. వారు మాట్లాడుతూ ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 1875 ఝార్ఖండ్‌లోని ఉలిహతు గ్రామంలో జన్మించారు బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా 'ఉల్‌గులాన్' (మహా తిరుగుబాటు) నడిపించి, గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు. కేవలం 25



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ఏళ్ల వయసులోనే 1900 జూన్ 9న రాంచీ జైలులో అమరుడయ్యారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు కషి చేయాలి" అని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పెద్ద తురకపాలెం గ్రామంలో గిరిజన బాలికల పాఠశాలలో వ్యక్తిగత, సామా జిక పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కలెక్టర్ కతిక శుక్లాతో కలిసి విద్యార్థినులతో చేతులు కడిగి, పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా గ్రామాల్లో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తాం అని డాక్టర్ అరవింద బాబు అన్నారు.

విజనరీకి, ప్రిజినరీకి మధ్య తేడా
ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గత పరిపాలనకు, ప్రస్తుత పరిపాలనకు ఎంతో తేడా ఉందనీ, రాష్ట్ర ప్రజలకు విజనరీకి, ప్రిజనరీకి తేడా అర్థమవుతోందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు విశాఖపట్నంలో జరుగుతున్న సిఐఐ సమ్మిట్‌లో రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ఎంఓయూలు చేసుకుంటున్నారని అన్నారు. 2014-19 సమయంలోనే పరిశ్రమలు వచ్చాయని మళ్లీ ఇప్పుడు వస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గంజాయితో యువతను నాశనం చేస్తే కూటమి ప్రభుత్వంలో యువతను ఉపాధి వైపు నడిపిస్తున్నామని అన్నారు. నడికుడిలో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ శంకుస్థాపన చేశామని చిన్న పరిశ్రమలు పెట్టుకోవడానికి ప్రభుత్వం ఎంతో సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. పిడుగురాళ్ల మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్మిస్తుందని గత కాలంలో 25శాతం పూర్తిచేస్తే త్వరలో మెడికల్ కళాశాల పూర్తి చేస్తామని, డిగ్రీ కళాశాల ఏర్పాటు, నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలలో 1200 కోట్లతో మంచినీటి సదుపాయం కల్పించబోతున్నామని, నీటి కెనాల్స్ రిపేరు, సీసీ రోడ్లు, ఐలాండ్ సెంటర్లో ఫౌంటెన్ ఏర్పాటు, జానపాడు రైల్వే బ్రిడ్జి పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు, టిడిపి పట్టణ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, జనసేన నాయకులు రమేష్, కాసిం సైదా, పాల్గొన్నారు

క్రీడా రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్య, ఉద్యోగాల్లో 2 నుంచి 3శాతానికి పెంచిన క్రీడా రిజర్వేషన్లను విద్యార్థులంతాసద్వినియోగం చేసుకోవాలని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో 69వ అంతర్ జిల్లాస్థాయి బాలుర, బాలికల కబడ్డీ టోర్నమెంట్ క్రీడా సంబరాన్ని శనివారం ఆంజనేయులు ప్రారంభించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. బంగారు పతకం సాధించిన గద్దె హరీష్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రీడాస్ఫూర్తితో చక్కగా ఆడాలని, గెలుపు ఓటముల్ని సమానంగా తీసుకోవాలని సూచించారు. ఓటముల్ని గెలుపునకు నాందిగా చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా అని కోట్లకు కోట్లు దోపిడీ చేశారని, ఎక్కడా మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదన్నారు. పీఈటీలను నియమించకపోవడమే కాకుండా ఆడుదాం ఆంధ్రా నిధులు దుర్వినియోగం చేయడం దారుణమన్నారు. విద్యార్థులంతా ఆంధ్రప్రదేశ్ తరపులన జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో రాణించాలని, బంగారు పతకాలు సాధిం చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, క్రీడా సంఘాలు, విద్యార్థులు, క్రీడాభిమా నులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డు లోని అన్న క్యాంటీన్‌ను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాంటీన్ లో భోజనం చేసి, ఆహారం రుచి, పరిశుభ్రతను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలు సంతప్తికరంగా ఉన్నాయా, లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, డాక్టర్ కోడెల శివ ప్రసాద్ క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న అభివద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రస్తుతం స్టేడియం పరిసరాలలో గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించే పనులు, రన్నింగ్ ట్రాక్‌ను బాగుచేసే పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యతతో పాటు సమయపాలనపై దష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పట్టణాన్ని పరిశభ్రంగా ఉంచుకుందాం

ప్రజాశక్తి - మాచర్ల



పోలీస్ స్టేషన్‌ను శుభ్రం చేస్తున్న సిఐ, ఎస్ఐలు

మనమంతా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచకొని, ఆరోగ్యకరమైన వాతావరణం జీవిద్దామని సిఐ వెంకటరమణ అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అర్బన్ సీఐ టి. వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం ఎస్ఐలు వెంకటరావు, అనంత కృష్ణ, పోలీసు సిబ్బంది పరిసరాలను శుభ్రం చేశారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణం, చుట్టుపక్కల రహదారులు, పార్కింగ్ ప్రదేశాలను సిబ్బంది శుభ్రం చేశారు. సిబ్బందితో కలిసి శుభ్రతలో పాల్గొన్న సీఐ టి.వెంకటరమణ మాట్లాడుతూ స్వచ్ఛత అంటే ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అనీ, మాచర్ల పట్టణం శుభ్రంగా, పర్యావరణ హితంగా ఉంచేందుకు పోలీస్‌శాఖ ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం జరుపుతూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు నివేశన స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించాలంటూ పెదకూరపాడు మండల ఏపీడబ్ల్యూజే అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గత పాలకులు సొంత నిధులతో స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు తప్పితే ఆచరణకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకొని స్థానిక రెవెన్యూ విభాగం ద్వారా తమకు స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయింపు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరుకు సహకరించాలని తహశీల్దార్ ధనలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. పాత్రికేయులు గోగుల పాటి దాసుభూపతి హనుమయ్య, పరగటి రాజు, పరుచూరి పూర్ణచంద్రరావు, చెన్నం శెట్టిబాజీ బాబు, వెలితోటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.



బహుమతి అందుకుంటున్న వాసు గోవర్ధన్‌చారీ

నందిగామ కుర్రాడికి మొదటి బహుమతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

చిల్డ్రన్స్ డే సందర్భంగా హైదరాబాద్ పోలీస్ శాఖ నిర్వహించిన అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో షార్ట్ వీడియోస్ కాంటెస్ట్కుకు మొదటి బహుమతి లభించింది. సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన నాగండ్ల వాసు గోవర్దన్‌చారీ (వాసువన్స్ మోర్) ట్రాఫిక్‌పై చేసిన షార్ట్ వీడియో మొదటి బహుమతి అందుకున్నాడు. హైదరాబాద్ డిజిపి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వీసీ సజ్జనార్ చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకున్నాడు. ఇందులో భాగంగా పలువురు సినీ ప్రముఖులు కమెడియన్ బాబు మోహన్, హీరో శర్వానంద్, హీరో ఆది సాయికుమార్, సింగర్ మను, సింగర్ మోహనా భోగరాజు, యాంకర్‌గా సుమ విచ్చేశారు. ట్రాఫిక్ అవేర్నెస్ అందరికీ ఉండాలని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటిం చాలని పోలీస్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని పలువురు సినీ ప్రముఖులు అన్నారు.

కుష్టు వ్యాదిగ్రస్తుల వద్ద వివక్షత వద్దు

ప్రజాశక్తి - రెంటచింతల

కుష్టువ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపవద్దనీ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ కష్ణారెడ్డి సూచించారు. జాతీయ కుష్ఠు నివారణ కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ నవంబర్ 17 నుంచి 30 వరకు ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఇంట్లో ఉన్న ప్రతి వ్యక్తిని వైద్య పరీక్షలు అనుమానమైన మచ్చలు గుర్తించి ఆరోగ్యకేంద్రానికి పంపించి పరీక్షలు చేస్తారని చెప్పారు. కుష్ఠు వ్యాధి వల్ల భయపడాల్సిన అవసరం లేదని, కుష్ఠు వ్యాధి ముందుగా గుర్తిస్తే అంగవైకల్యం నుండి కాపాడుకోవచ్చని చెప్పారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, పంట రుణాలు మంజూరు చేయాలని, లేనిచో ఆందోళనకు పూనుకుంటామని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు అన్నారు. మండలంలోని పాలపర్రు గ్రామంలో కౌలు రైతుల సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశానికి గోలి సుబ్బారావు అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 70 శాతం సాగు భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నా, బ్యాంకులో కౌలు రైతులకు రుణాలు ఇవ్వటం లేదన్నారు. అనేక వ్యయ ప్రయాసలకోర్చి పంటలు పండిస్తే, పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని, ఈ క్రాప్ నమోదు ఆధారంగా కౌలు రైతులను గుర్తించి పంట రుణాలు, నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. రైతు సేవా కేంద్రాలు ద్వారా ఎరువులు యూరియా, డి.ఎ.పి. , విత్తనాలు, పురుగు మందులు అందించాలన్నారు. సి.ఐ.టి.యు. మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు గ్రామాలలో కొనుగోలు చేయడం ఆపివేశారని, వెంటనే ప్రభుత్వం వాగ్దానానికి అనుగుణంగా పొగాకును కొనుగోలు చేయాలని, పొగాకు అమ్మిన రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని కోరారు. సమావేశంలో మండల నాయకులు నల్లమోతు రాజేంద్ర, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం ఏడుగురితో కౌలు రైతు సంఘం గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా ఎన్.శ్రీను, కార్యదర్శిగా ఇనగంటి మొగులయ్యలను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. సమావేశంలో ఇనగంటి సిద్దయ్య, మూకిరి కోటేశ్వరరావు, ఇనగంటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

కృష్ణానది ఒడ్డున అక్రమ నిర్మాణాలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ముఖ్యమంత్రి నివాసానికి కూత వేటు దూరంలో కృష్ణానది ఒడ్డున అక్రమ నిర్మాణాలు గత కొంతకాలంగా జోరందుకున్నాయి. నదిని ఆనుకుని నిర్మాణాలు చేపట్టరాదని చట్టంలో ఉన్న ఆదేశాలను స్థల యజమానులు బేకాతర్ చేస్తున్నారు. నదిలోకి చొచ్చుకెళ్లి మరీ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. పట్టా భూమైన నదికి సుమారు 1000 మీటర్ల దూరంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని నిబంధనలు చెబుతున్నాయి. చిన్న చిన్న విషయాలకి హడావుడి చేసే ఎంటిఎంసీ అధికారులు, సిఆర్‌డిఏ అధికారులు అటువంటి అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు అనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. కృష్ణానదిని ఆక్రమించుకోవడం ఇదేమీ కొత్త కాదు అని స్థానికులు చెబుతున్నారు. సుమారు 14 సంవత్సరాల క్రితమే కృష్ణా నదిని ఆక్రమించుకొని ఈ ప్రాంతంలో అక్రమ కట్టడాలు పెద్ద ఎత్తున నిర్మాణాలు సాగాయి. అప్పటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బి.వి.రాఘవులు స్వయంగా బోటు మీద కృష్ణా నదిలో పర్యటించి అక్రమ నిర్మాణాలపై కటి నా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించింది. నిర్మాణాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. తాజాగా మరలా అక్రమ నిర్మాణాలు, అది ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలో జరగటం పట్ల స్థానికంగా చర్చనీయాంశమైంది.


కృష్ణానదిపై అక్రమ కట్టడాలు

పంట కాల్వలో తాత్కాలిక అడ్డుకట్ట?

శాశ్విత మురుగునీరు పారుదల నివారణకు చర్యలేవి?

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రెండేళ్లుగా పచ్చని పంట పొలాలకు నీరందించే పంట కాలువలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణాలు ఊ పందు కున్నాక ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామ పరిధిలో ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం పంట కాలువలో విచ్చలవిడిగా పైపులు వేసి, భవనాలలో వాడిన వ్యర్థపు మురుగునీరును పంట కాలవలో మళ్ళిస్తున్నారు. సాగునీరులో మురుగునీరు కలిసి పంటలు దిగుబడులు తగ్గి, పచ్చని పొలాలలో తెగుళ్ళ వస్తున్నాయని రైతులు ఆందోళన చేస్తున్న క్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాలు రైతు నాయకులు సంబంధిత ఇరిగేషన్ అధికారులను కలిసి పంట కాలువలో మురుగునీరు కలవకుండా శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని అనేక సందర్భాలలో అధికారులను కోరారు. ఇన్నాళ్లకు అధికారులు స్పందించి, శనివారం జెసిబి సాయంతో పంట కాలవలో మట్టితో అడ్డుకట్టను వేశారు. కుంచనపల్లి నుండి ప్రాతూరు, గుండి మెడ, చిర్రావూరు, రామ చంద్రపాలెం వరకు 3000 ఎకరాలకు పైగా సాగునీరు అందించే పంట కాలువ పూడిక తీయకుండా, శాశ్వతంగా మురుగునీరు కాలువలో కలవకుండా తాత్కాలికంగా చర్యలు చేపట్టారని పలువురు రైతులు పెదవిరుస్తున్నారు.


పంట కాలువలో మట్టితో అడ్డుకట్ట వేస్తున్న దృశ్యం


పోటీల్లో పాల్గొన్న కార్మికులు

347వ రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

చట్టపరంగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 347వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కూరపాటిస్టీవెన్, షేక్ సుభాని, బి. అంకయ్య, వై.పెద్దసుబ్బారావు, ఎం.ఆశీర్వాదం ప్రారంభిం చారు. దీక్షల్లో దామవరపు నాగేశ్వరావు, తుపాకుల నాగేశ్వరావు, బుట్టి ఏసోబు, ఏనుగుల సాంబశివరావు, కందుకూరు హగ్గయ్య కూర్చున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికులందరికీ న్యాయం జరిగే వరకూ తమ పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మహిళలు ఎం.శారద, వి.రిబ్కా, శరమ్మా, సువర్ణ, దుర్గాభవాని, బేబమ్మ, డి.నాగమల్లీశ్వరి, వి.లక్ష్మి పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

వి.జె.డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు జరిగే ప్రత్యేక శిబిరాన్ని ఆత్మకూరులో శనివారం ఘనంగా ప్రారంభించారు. శిబిరాన్ని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రగడ రాజశేఖర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవా భావం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. అనంతరం స్పెషల్ క్యాంపు మొదటి రోజులో భాగంగా హెల్మెట్ ధరించే అలవాటుపై అవగాహన కల్పించేందుకు రాజశేఖర్ పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శిఖా శంకర్, ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్‌ప్రిన్సిపాల్ గంజి లక్ష్మీ, యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి గోచిపాత సురేష్ బాబు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రకళ పోటీల్లో కష్వి ఆర్ట్ ఇనిస్టిట్యూట్ విద్యార్థికి ప్రథమ బహుమతి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో జరిగిన చిత్రకళ పోటీల్లో స్థానికి కష్వి ఆర్ట్ ఇనిస్టిట్యూట్ విద్యార్థిని పి.నిత్యగాయత్రి ప్రథమ బహుమతి పొందిందని ప్రతినిధులు లక్ష్మీకాంత్, వాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన 350 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారన్నారు. సీనియర్స్ విభాగంలో తమ విద్యార్థిని ప్రథమ బహుమతి పొందడం ఆనందంగా ఉందన్నారు. విద్యతో పాటు ఆర్ట్‌లో నైపుణ్యాలను మెరుగుపరుచుకుని తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు వారు ప్రతేక అభినందనలు తెలిపారు. తమ కష్వి ఆర్ట్ ఇన్స్టిట్యూట్‌ని ఇంతలా ఆదరిస్తున్న పిల్లల్లో ఉన్న క్రియేటివిటీని వెలికి తీస్తున్న తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.



పి.నిత్యగాయత్రి

కెఎల్‌యులో పూర్వ విద్యార్థులకు పురస్కారాల ప్రదానం



పూర్వ విద్యార్థికి పురస్కారం అందిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్సిటీలో పూర్వ విద్యార్థుల పురస్కారాల ప్రదానోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో, పలు సంస్థల్లో పలు హోదాల్లో ఉన్నటువంటి వారికి, వారు సాధించిన విజయాలకు గుర్తుగా ఈ వేడుక నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్. శ్రీ కావ్య తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా నిర్వహించి తమ పూర్వ విద్యార్థులను సత్కరించుకుంటామని ఆమె తెలిపారు. తమ విద్యార్థులు ఇంత ఎత్తుకు ఎదగటం తమకి గర్వకారణమన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్ధసారధివర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు లు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను చూస్తుంటే తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టిన పూర్వ విద్యార్థులకు విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్. శ్రీ కావ్యను అభినందించారు. అనంతరం పూర్వ విద్యార్థులుకు అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు. పలు విధాలుగా పూర్వ విద్యార్థులును ప్రోత్సహిస్తున్న పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్యను అభినందించారు. పూర్వ విద్యార్థుల పురస్కారాల ప్రదానోత్సవం అనంతరం మాట్లాడుతూ తమని కెఎల్‌యు ఎంతగానో ప్రోత్సహిస్తుందని అన్నారు. అదే విధంగా యూనివర్సిటీకి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రస్తుతం ఎఐ టెక్నాలజీ , రోబోటిక్స్, డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్ వంటి కోర్సుల్లో ఎలా ప్రావీణ్యం సాధించాలనే విషయాలతో పాటు అవకాశాలు ఎలా అందిపుచుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించారు. యూనివర్సిటీ విద్యార్థులు, పూర్వ విద్యార్థులను తమకి టెక్నాలజీ రంగంలో ఉన్న వివిధ సందేహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో విసిలు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, స్కిల్ డెవలప్మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాధ్, పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ రమాదేవిని సన్మానిస్తున్న ఫార్మసీ విద్యార్థులు

ముగిసిన ఎఎస్ఎన్ ఫార్మసీ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఎఎస్ఎన్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో పెదరావూరు, బుర్రిపాలెం గ్రామాలలో ఈనెల తొమ్మిది నుంచి ప్రారంభించిన స్వచ్ఛంద కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. కార్యక్రమాలలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం, గ్రంథాలయంలో పుస్తకాలను సర్దడం, మత్తు పదార్థాలను నియంత్రించాలంటూ అవగాహన ర్యాలీ నిర్వహించడం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం, వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల వినియోగంతో ప్రయోజనాలను వివరించడం, ప్లాస్టిక్ వినియోగం నిషేధంపై అవగాహన వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.కళ్యాణ చక్రవర్తి, టి.జ్యోతిబసు తెలిపారు. పెదరావూరు సర్పంచి కె.రమాదేవిని ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ, కె.విజయలక్ష్మి, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఆలపాటి

ప్రపంచం నలుమూలలా తెలుగుజాతి ఖ్యాతిని ఇనుమడింప చేసిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని తాను ఆవిష్కరించడం ఎన్నో జన్మల పుణ్యఫలమని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక చెంచుపేట రావిచెట్టు బజారువద్ద ఎన్.టి.రామారావు విగ్రహాన్ని ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ రాజకీయాలలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి ఎన్‌టిఆర్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని ఎన్‌టిఆర్ స్ఫూర్తితోనే కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కోగంటి రోహిత్, వార్డు అధ్యక్షులు వాసిరెడ్డి సులోచన, కమిటి సభ్యులు రాఘవరావు, రవీంద్రనాథ్, వెంకటేశ్వరరావు, చిన్ని, సుజాత, పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిసి సంఘం నాయకులు మహేష్

బిసిల సమగ్ర కులగణన జరిపించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక సంస్థల ఎన్నికలకు బిసిల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు పారేపల్లి మహేష్ కోరారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిల కుల గణనను చేయకపోవడంతో వేలాది పదవులను కోల్పోయేలా తీవ్ర అన్యాయం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకైనా బీసీలకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలన్నా ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేలా, సమగ్రంగా బీసీ కులాల జనగణన చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, యువజన ప్రధాన కార్యదర్శి ధనుంజయ రావు, మహిళా అధ్యక్షురాలు జి.జయలక్ష్మి, దానా గౌడ్, పలువురు బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.



పోస్టరు ఆవిష్కరిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది

17 నుంచి కుష్టుపై క్యాంపెయిన్

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండలంలో ఈనెల 17 నుండి 30వ తేదీ వరకు కుష్టు వ్యాధిని గుర్తించే కార్యక్రమం ఎల్‌సిడిసి లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపైన్‌ను పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు వైద్య అధికారి మహమ్మద్‌షాద్ అన్నారు. పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆయన కుష్టు వ్యాధి గుర్తించే కార్యక్రమం అమలుకు సంబంధించిన బ్యానర్‌ను, కరపత్రాలను ఆవిష్కరించారు డాక్టర్ మహమ్మద్‌షాద్ మాట్లాడుతూ ప్రజలకు కుష్టువ్యాధి లక్షణాలు, అపోహలు గురించి మారుమూల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని, కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించటానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి శిఖాశాంసన్ మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని మచ్చలు, నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పలు వద్ద వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూత పడకపోవడం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు ఉండటం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం వ్యాధి లక్షణాలని కనిపిస్తే వెంటనే హెల్త్ సూపర్వైజర్ శివుడు స్టాఫ్‌నర్స్ అంజమ్మ, ఫార్మసిస్ట్ ఫాతిమా పాల్గొన్నారు.

క్రోసూరులో ప్రజాదర్బార్

ప్రజాశక్తి - క్రోసూరు



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

మండల కేంద్రమైన క్రోసూరులో శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను కలిసి తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను నేరుగా తీసుకుని వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలుసుకున్నారు. ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ జారిన జానీ , మొగల్ జాను, కాండ్రు కాశయ్య, దొడ్లేరు చందు, ఏపూరి నాగేశ్వరరావు, దుద్దుల యోహాను, అనుముల వెంకట్రామిరెడ్డి, దామరచర్ల కాశయ్య, నలజాల కోటేశ్వరరావు, నలజాల సదాశివరావు, గుడిపాడు బాషా, వి వెంకటేశ్వర్లు, సలాం, కరీముల్లా, హస్సాను, ముస్తఫా, మస్తాన్, చందమామ, ఎంపిడిఓ రవికుమార్ తహశీల్దార్ వెంకట నాగరాజు పాల్గొన్నారు.

'ఎర్రబాలెం'ను ప్రత్యేక పంచాయతీగా గుర్తించండి

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండలాభివృద్ధి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎర్రబాలెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని పెదకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్‌కు అర్జీ ఇచ్చారు. అనంతరం ఎర్రబాలెం ప్రత్యేక పంచాయతీ సాధన కమిటీ అధ్యక్షుడు సోడిశెట్టి నేలేశ్వరం మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో 3వేల మంది పైచిలుకు జనాభా, 2వేల ఓట్ల వరకు కలిగి ఉండి ప్రత్యేక పంచాయతీగా గుర్తింపబడనిది ఎర్రబాలెం గ్రామమేనని అన్నారు. పదేళ్లుగా ఎర్రబాలెం గ్రామానికి వైస్ ప్రెసిడెంట్ పదవి కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. గ్రామంలో ఉన్న మూడు శ్మశాన వాటికలలో ఒకదానికీ ప్రహరీ ఏర్పాటు చేయలేదని, అంతర్గత సిమెంట్‌రోడ్లు, మంచినీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు లేమి ఉందన్నారు. వీటి పరిష్కారం కోసం ఎర్రబాలెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా గుర్తించడమే పరిష్కారమని అన్నారు. ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామంలో సర్వే చేసి ప్రజాభిప్రాయం సేకరణ చేపట్టి ప్రజాభిప్రాయాన్ని గౌరవిసామని చెప్పారు. కార్యక్రమంలో టి.హనుమంతరావు, పిల్లిరాజు, ఐలం పద్మ, నీరుకొండ సరస్వతి, వి. కోటేశ్వరరావు, ఎన్.కొండయ్య, తిమ్మిశెట్టి విజయ కుమారి, జి.మరిదాసు పాల్గొన్నారు



సర్వేను తనిఖీ చేస్తున్న భాళోజి నాయక్

అవాస్ సర్వేను డిఇఇ తనిఖీ

ప్రజాశక్తి - మాచర్ల

మండల పరిధిలోని తాళ్లపల్లిలో అవాస్ 2.0 సర్వేలో హౌసింగ్ డిఈఈ భాళోజి నాయక్ తనిఖీ చేశారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని లబ్ధిదారులు తమ వివరాలు స్థలం ను ఆవాస్‌యాప్‌లో నమోదు చేయించుకున్న వారికీ మాత్రమే ప్రభుత్వం పక్కా ఇల్లు మంజూరు చేస్తుందని, ఈ సర్వే ప్రతి గ్రామంలో జరుగుతుందన్నారు. సర్వేకు ఈనెల 30 తేదీ చివర అని, ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఏఈ మరియదాస్, వర్క్ఇన్స్పెక్టర్ అలీ, సచి వాలయ ఇంజనీరింగ్‌అసిస్టెంట్ సాయిప్రియా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విపి సౌత్

మాచర్ల మండలం తాళ్లపల్లిలో జరిగే అవాస్ 2.0 సర్వేలో హౌసింగ్ డిఇఇ ఖాళోజి నాయక్ పాల్గొని సొంత స్థలం ఉండి ఇల్లు లేని లబ్ధిదారులు తమ వివరాలు స్థలాన్ని ఆవాస్ యాప్‌లో నమోదు చేయించుకున్న వారికీ మాత్రమే ప్రభు త్వం పక్కా ఇల్లు మంజూరు చేస్తుందని, ఈ సర్వే ప్రతి గ్రామం లో జరుగుతుంది అని చివరి తేదీ ఈనెల 30 వరకు మాత్రమే తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని పలు సూచనలు తెలియచేసినారు. హౌసింగ్ ఏఈ మరియాదాస్, వర్కు ఇన్‌స్పెక్టర్ అలీ, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి ప్రియా.పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర

ప్రజాశక్తి - వినుకొండ

ప్రతి ఒక్క కుటుంబంలో పర్యావరణ స్పృహ, పరిశుభ్రత అనేవి పరంపర అలవాటుగా మారాలని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. భవిష్యత్ తరాలకు మెరుగైన సమాజం, ప్రశాంత వాతావరణం కోసం అవి తప్పనిసరిగా పేర్కొన్నారాయన. వినుకొండ కారం పూడి రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం పురపా లక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, మన పరిశుభ్రత-మన ఆరోగ్యం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంజనేయులు విద్యార్థులు, సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ గతం లోనూ ఎన్నడూ లేని రీతిలో అయిదేళ్ల వైసీపీ పాలనలో చెత్తపై పన్ను వసూలు చేశారని, పైగా 80 లక్షల మెట్రిక్ టన్నుల మేర చెత్తను ఎక్కడిదక్కడే వదిలేసి పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరూ పాటించాలని, భావితరాలకు పరిశుభ్రత వారసత్వంగా అందజేయాలని, అందులో భాగంగానే పాఠశాల ల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం నిమిత్తం ప్రజలు మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించి భావితరాలకు కాలు ష్య రహిత రాష్ట్రాన్ని కానుకగా అందించాలని శాసన సభ్యు లు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం స్వచ్ఛాం ధ్ర - స్వర్ణాంధ్రలో పాల్గొన్న ఆయన పట్టణంలోని 22వ వార్డు గాంధీనగర్లోని చైతన్య స్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం పచ్చదన పరిరక్షణపై వారితో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని పారిశ్రా మికాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడంతో పాటు, స్వచ్ఛత-శుభ్రత కు, ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి ఎదుట, లేదా వారికుండే ఖాళీ ప్రదే శాల్లో ఒక్క మొక్కైనా పెంచాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ సమ న్వయ కర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం.రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, పట్టణ సిఐ రమేష్, పాఠశాల డైరెక్టర్‌గిరి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

డస్ట్ బిన్లు అందజేత

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని స్థానిక వడ్డెర బజారులోని వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి ఎన్‌టిపిసి ఆధ్వ ర్యంలో రెండు డస్ట్ బిన్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టిపిసి డిజిఎం దివాకర్ మాట్లాడుతూ ఎన్ టి పి సి ఆధ్వర్యంలో తాళ్లపల్లి, బైరవనిపాడు గ్రామాలలో పలు అభివద్ధి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. మాచర్లలోని ప్రభుత్వ వైద్యశాల అభివద్ధికి తమ సంస్థ సహకారం అందించిందని పేర్కొన్నారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివ రించారు. స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవాలయానికి డస్ట్‌బిన్‌లను అందజేసి నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పుతోళ్ల గోవిందరాజులు, కమిటీ సభ్యులు ఓరుగంటి చెన్నకేశవరావు, కొమెర శ్రీనివాసరావు, ఉప్పుతోళ్ల ఏడుకొండలు పాల్గొన్నారు.

ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

అసిస్ట్ ఐటిసి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు,గ్రామ సర్పంచులకు,ఎస్ హెచ్ జీ,వివోఏలకు,సిఆర్పీలకు ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్ పిపిటీ ద్వారా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వ్యర్థాలను హరిత రాయబారుల ద్వారా సేకరించి తడి,పొడి చెత్తలుగా వేరు చేసి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి ఎరువుగా తయారు చేసుకోవచ్చన్నారు. గ్రామాలలో పొడి చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా చూసుకోవాలనీ పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమానికి అసిస్ట్ ట్రైనర్ బొల్లయ్య, ఎంపీడీవో పి.రత్నం, డిప్యూటీ ఎంపిఓతీవో మణిరాజు,ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సూపర్ స్టార్ కష్ణ 3వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట పట్టణ సమీపంలో లలిత దేవి నగర్‌లో అమ్మా నాన్నల ప్రేమాలయం వద్ధుల ఆశ్రమంలో శనివారం టౌన్ వైడ్ సూపర్ స్టార్ కష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఎండి. ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేపట్టారు. సూపర్‌స్టార్ కష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎప్పటికీ సూపర్ స్టార్ కష్ణ సూపర్ స్టార్ గానే ఉంటారన్నారు. నటనలో, సేవా కార్యక్రమాలలో తండ్రి బాటలో మహేష్ పయనిస్తున్నాడని కొనియాడారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు పల్నాడు జిల్లా కార్యదర్శి రెడ్ బాషా, కష్ణ సీనియర్ అభిమానులు పి. వెంకటరావు, బి.కొండలరావు, పద్మాలయవేణు, దావులూరిశ్రీను త పాల్గొన్నారు.





తెనాలిలో మాట్లాడుతున్న ఎంపిడిఓ దీప్తి, ప్రత్తిపాడులో పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న ఎంఈవో2 లీలారాణి, మంగళగిరిలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

పుస్తక పఠనం అలవర్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యార్థులు పుస్తక పఠనం అవర్చుకుని ఉన్నత శిఖాలు అధిరోహించాలని ఎంపిడివో అత్తోట దీప్తి తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కొత్తపేట మహిళ బాలల గ్రంథాలయంలో రెండో రోజు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపిడివో దీప్తి పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి గ్రంథాలయ ప్రాముఖ్యతను చాటిచెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అంది బాల చంద్రమౌళి, మెప్మా సిఎంఎం విజయలక్ష్మి, సిహెచ్.శ్రీదేవి, హరికిషన్, అలపర్తి వెంకటేశ్వరావు, కొత్తపేట బాలికల పాఠశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

పుస్తక పఠనం విద్యార్థుల ప్రగతికి సోపానమని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, ఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొలసాని రామ్ చంద్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక నెహ్రూ రోడ్డులోని శాఖ గ్రంథాలయంలో ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారిణి ఎస్.లావణ్య సుధ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. వారోత్సవాల్లో పాల్గొన్న పలు పాఠశాలల విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సిబ్బంది కె.పూర్ణచంద్రరావు, కె.పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని ఎంఇఓ 2 లీల రాణి కొనియాడారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన శాఖ అధికారి బి.అరుణ కుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ 2 లీల రాణి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

స్థానిక శాఖ గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ భగవాన్, రవీంద్ర భారతి విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం "విద్యార్థులు - గ్రంథాలయాలు" అనే అంశంపై జూనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎం.జ్యోతి, డి.సునీత, టి.జయశారద, ఆర్.శ్రీలత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారని గ్రంథ అధికారి తెలిపారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని, చదవటం వలన భవిష్యత్తులో అనుకున్న ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక లైబ్రరీలో పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ప్రదర్శనలో విద్యార్థులకు ఉపయోగకరమైన అనేక రకాల పుస్తకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అత్తోట ధనుంజయ, డి.వెంకటేశ్వరావు, అన్నాబత్తుని భూషయ్య, లైబ్రేరియన్ జ్యోతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సముపార్జనతో పాటు విషయ పరిజ్ఞానం, భాషా పటిమ, సృజనాత్మకత పెంపొందించుకోవచ్చని గ్రంథాలయాధికారి పి.భాగ్యలత తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో ఎంపిపి పాఠశాల హెచ్ఎం వై.నాగమణి, ఎస్ జిటి టి.కల్యాణి, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డి.శుభాకర్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు.

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ లెక్చరర్ జి.అరుణ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదువుకొని విజ్ఞానవంతులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎన్. ఆరోగ్యం, రికార్డు అసిస్టెంట్ పి. కృష్ణ, సుబ్బారావు, గఫూర్, పాఠకులు పాల్గొన్నారు.



ఉద్యోగాలు పొందిన వారితో ఐటిఐ ప్రిన్సిపాల్ చినవెంకటేశ్వర్లు

జాబ్ మేళాలో పలువురికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ & ట్రెనింగ్ శాఖ ఆధ్వర్యంలో తెనాలి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. మేళాలో వివిధ రంగాలకు చెందిన 13 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. ఐటిఐ, ఇంటర్, డిగ్రీ పాసైన తాజా, అనుభవం ఉన్న అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఐటిఐ ప్రిన్సిపల్ రావి చినవెంకటేశ్వర్లు తెలిపారు. మొత్తం 372 మంది పాల్గొనగా 143 మంది ఔత్సాహికులు ఉద్యోగ అవకాశాలు పొందారన్నారని తెలిపారు. మంచి వేతనాలు, ప్రోత్సాహకాలు, సౌకర్యాలు కలిగిన ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు స్కిల్ డెవలప్మెంట్ శాఖ జిల్లా ప్లేస్మెంట్ అధికారి ఈశ్వర్ తెలిపారు. విద్య, అనుభవం ప్రాతిపదికన ఇంటర్వ్యూ నిర్వహించినట్లు స్టార్టప్ సంస్థల ప్రతినిధులు శేఖర్ బాబు, నాగలక్ష్మి, పూజిత తెలిపారు.

రబీలో సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రబీ పంటల సాగులో సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని లాం వ్యవసాయ విద్యాలయం శాస్త్రవేత్త (డిఎఎటిటిసి, కోఆర్డినేటర్) డాక్టర్ మనోజ్ రైతులను కోరారు. మండలంలోని పెదపరిమిలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో శనివారం రైతులకు రబీ పంటల సాగులో సమగ్ర సస్య రక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు. శనగ,మినుము తదితర పంటల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జీవన ఎరువుల వాడకం గురించి, డ్రోన్ల ద్వారా పంటలపై మందుల పిచికారీ విధానాన్ని క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మంగళగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు టి.శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి పి.సంధ్యారాణి, విఎఎలు పాల్గొన్నారు.



ర్యాలీలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

మల్కాపురంలో 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర'

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల పరిధిలోని మల్కాపురంలో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అందరూ పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ చేశారు. స్థానిక హైస్కూల్ వద్దకు వెళ్లి విద్యార్థుల మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లు అపరిశుభ్రతపై ఎంఈవో, హెచ్ఎంతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడివో కానూరి శిల్పా, ఇతర అధికారులు, టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న కమిషనర్, ఎంహెచ్ఓ, సిబ్బంది

జెఎంజెలో..

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక జేఎంజే మహిళా కళాశాలలో శనివారం స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు పాల్గొన్నారు.'మన పరిశుభ్రత మన ఆరోగ్యం' అంశంపై ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతలో ప్రధానమైనది చేతులు శుభ్రపరచుకోవడం అని చెప్పారు. మలమూత్ర విసర్జనల అనంతరం చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవాలన్నారు. తదుపరి ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు ప్రాంగణంలో చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ ఎం.ఏసుబాబు, విద్యార్థులు, నగర దీపికలు, కళాశాల బృందం పాల్గొన్నారు.

వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత కూడా పాటించాలని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. దుగ్గిరాలలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ సమాజ పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. సర్పంచ్ బాణావత్ ఖుషి బాయ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచటంలో పంచాయితీ కార్యాలయ సిబ్బంది పాత్ర వెల కట్టలేనిది అన్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు ర్యాలీని నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఇజాస్ అబ్దుల్ రెహమాన్ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం కొత్త లాకుల వద్ద పంచాయతీ సిబ్బందితో కాలువ గట్టు వెంబడి ఉన్న చెత్త శుభ్రపరిచి పిచ్చి కంపను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, మండల విద్యాధికారులు కె.శ్రీనివాసరావు, కె.లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరత్న రాణి, యార్డు చైర్మన్ ఉన్నం ఝాన్సీ, మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణ ప్రసాద్, స్థానిక నాయకులు గద్దె శ్రీనివాస్, పర్వతనేని హర్ష బాణావత్ వెంకటేశ్వర నాయక్, పంచాయతీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చేతులు శుభ్రం చేసుకుంటున్న విద్యార్థులు

చలనచిత్ర చరిత్రను తిరగరాసిన సూపర్ స్టార్ కృష్ణ

ప్రజాశక్తి - దుగ్గిరాల

తెలుగు చలనచిత్ర చరిత్రను దివంగత హీరో, సూపర్ స్టార్ కృష్ణ తిరగరాశారని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. స్థానిక ముద్దుజానగర్ జెండాచెట్టు సెంటర్ వద్ద శనివారం కృష్ణ వర్ధంతి నిర్వహించారు. కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సుభాని మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో సువర్ణాధ్యాయం కృష్ణతోనే సాధ్యమైందన్నారు. పద్మాలయ స్టూడియో నిర్మించి సినీ రంగంలో ఎంతోమందికి ఉపాధి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలానీ, షేక్ కొనేన్, మహబూబ్ సుభాని, షేక్ బాజీ, అబ్దుల్ కరీమ్, కాకా వెంకటేశ్వర్లు, మున్నంగి శ్రీనివాసరావు, బులుసుపాటి యేల్లేశ్వరావు, కుంరా రంగారావు, వి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

జ్యూట్ బ్యాగుల తయారీ యంత్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - మంగళగిరి

ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు జూట్ బ్యాగులు తయారు చేసే యంత్రాలను ఏర్పాటు చేసినట్లు నగరపాలక సంస్థ అధికారు. తెలిపారు. స్థానిక ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై శనివారం అవగాహన కల్పించారు. కమిషనర్ ఆలీంభాష మాట్లాడుతూ కోవిడ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరికి ఒక గుణపాఠాన్ని నేర్పిందని ఆయన అన్నారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని వీవర్స్ కాలనీలోని మున్సిపల్ ప్రైమరీ హైస్కూల్ నిర్వహించారు ముందుగా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగిస్తూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంగళగిరిలో గల మార్కెట్ సెంటర్, నిడమర్రు రోడ్డులోని రైతు బజార్లో జ్యూట్ బ్యాగుల యంత్రాన్ని టిటిడి ట్రస్ట్ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్కు బదులు జ్యూట్ బ్యాగుల యంత్రాలను ప్రధానమైన కూడలిలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ పి శ్రీనివాసరావు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్,టి ఎన్ టి యు సి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ, మంగళగిరి పట్టణ బిజెపి అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, ఎనిమిదో వార్డు సెక్రటరీ నాగమల్లేశ్వరరావు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక రెయిన్‌బో పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శివ పార్వతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తి గత శుభ్రతతో పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. మీతో పాటు పక్కన వారికి కూడా తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కార్యదర్శి షేక్ ఖాజా, వార్డు సభ్యులు కాకాని సురేష్, డి.వెంకటేశ్వర్లు, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి - పెదకాకాని



ఆధునిక కాలంలో కూడా ఎస్సీలు తమకు రావాల్సిన పథకాలు అందుకోలేక ఇంకా జాతి వివక్షకు గురి చెందుతున్నారని వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తానని వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గద్దల ప్రకాష్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా ఎస్సీల సమస్యలు తీరటం లేదని వారికి రావలసిన పథకాలు రావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్‌సిపిలో పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉందని తెలపటానికే తనకు ఈ పదవి ఇచ్చారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఇప్పటికీ వైఎస్ఆర్‌సిపితోనే ఉన్నారన్నారు. తనకు పదవి రావటానికి సహాయం చేసిన వైఎస్ఆర్‌సిపి నాయకులు ఉయ్యూరు సతీష్ రెడ్డి, అంబటి మురళీకృష్ణకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి : కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి - పల్నాడుజిల్లా

పల్నాడు జిల్లాలో వచ్చే మార్చి నాటికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో రహదారి భద్రత కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రహదారులు భవనాల శాఖ అధికారి గీతారాణిపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అంశాలను గురించి వివరించారు. పల్నాడు జిల్లా ఎస్.పి బి.కృష్ణారావు రోడ్డు ప్రమాదాల డేటాను పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో చూపించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జాతీయ భద్రత రహదారి ఉత్సవాలపై గోడప్రతులను ఆవిష్కరించారు. ఎన్‌జిఓ తరపున పల్నాడు జిల్లా రహదారి భద్రత కమిటీ సభ్యులు ఆర్ కనకదుర్గ పద్మజ రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవింగ్ శిక్షణ అవసరమన్నారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి రోడ్డు ప్రమాదాల రహిత డ్రైవర్ల ను తయారు చేయాలని కోరారు. అనంతరం పల్నాడు జిల్లాలో రోడ్డు సేఫ్టీ ఎన్జీఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రవాణా వాహనాల డ్రైవింగ్ శిక్షణ తీసుకునే వారికి ఖాకీ డ్రెస్సు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆర్డీఓ మధులత, ఆర్టీసీ ఆర్.ఎం.రజిత కుమారి, ఎక్సైజ్ ఈ.ఎస్ కె.మణికంఠ, ఆర్టీఓ సంజీవ్ కుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రవి, నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు,స్టేట్ హైవే అధికారులు, స్టేట్ ప్రొటెక్షన్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో కాలేజీ సెక్రటరీ, ప్రిన్సిపాల్

ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్‌జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - గుంటూరు

బెంగుళూరుకు చెందిన సంస్థ ఆక్మేగ్రేడ్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 77 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ హెూదాలో రూ.6 లక్షల నుండి రూ.8లక్షల ప్యాకేజీ పొందుతారని తెలిపారు. ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ.18వేలు స్టైఫండ్ అందుకుంటారన్నారు. శనివారం ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, కాలేజి సిబ్బంది అభినందించారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, మారుతున్న సాంకేతికతను అలవర్చుకోవాలని కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు సి.హెచ్. శ్రీనివాసరావు, డాక్టర్ కె.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కాలేజి చైర్మన్, సెక్రటరీ తదితరులు

ప్రాంగణ ఎంపికల్లో కిట్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఇటీవల ఇన్ఫోసిస్ నిర్వహించిన మహిళా ప్రాంగణ ఎంపికల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిబ కనబరిచారని కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు తెలిపారు. శనివారం ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు. వివిధ విభాగాలకు చెందిన 92 మంది విద్యార్థులు రూ.3.6 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారని తెలిపారు. కళాశాల సెక్రెటరీ శేఖర్ మాట్లాడుతూ అత్యుత్తమమైన అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రాంగణ, పరప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ మంచి ఉద్యోగావకాశాలను పొందుతున్నారన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల ఉపాధి కల్పనాధికారి సి.హెచ్ చంద్ర శేఖర్ రెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

చలపతి ఫార్మసీలో ప్రారంభమైన యూత్ ఫెస్ట్

ప్రజాశక్తి - గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో శనివారం నేషనల్ యూత్ ఫెస్ట్ ప్రారంభం అయ్యింది. చలపతి విద్యాసంస్థల సెక్రెటరీ వై.సుజిత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూత్ ఫెస్ట్‌లో యువత తమ ప్రతిభను ప్రదర్శించేందుకు వీలుగా వివిధ సాంస్కఅతిక కార్యక్రమాలు, వినోదాత్మక ప్రదర్శనలు, స్ఫూర్తిదాయక కార్యక్రమాలు ఏర్పాటు చేశారని రామకృష్ణ అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ వేడుకలు దోహదపడతాయని చెప్పారు. గెలవడం ఒక భాగం మాత్రమే అని, కానీ మీరు నేర్చుకున్న అనుభవం, పొందిన స్నేహితులు, ఎదిగిన ఆత్మవిశ్వాసం ఇవే నిజమైన విజయాలు అని వై సుజిత్ కుమార్ అన్నారు. అనంతరం గ్రూప్ డాన్స్, సోలో డాన్స్, సింగింగ్, స్కిట్, ఇన్‌స్ట్రుమెంటల్ ప్లేయింగ్, ఫ్యాషన్ పరేడ్ వివిధ ఈవెంట్స్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గన్నారు. అనంతరం ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ శివరామకఅష్ణ, ఫోనిక్స్ డైరెక్టర్ ఎన్.అజయ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

దేశ సంస్కృతికి గ్రంథాలయాలు పట్టుకొమ్మలని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను జేసీ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి రావాలని, పుస్తక పఠనం అలవర్చుకోవాలని సూచించారు. 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో...ఒక మంచి పుస్తకం కొనుక్కో' అన్న కందుకూరి వీరేశలింగం పంతులు సూక్తిని ప్రేరణగా తీసుకొని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను , పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సమాజంలో పుస్తకం యొక్క విలువ ప్రత్యేకమైనదని, ఇలాంటి పుస్తకం నిలయమే గ్రంథాలయం అని, గ్రంథాలయంలో పుస్తకాలు చదివి ఎందరో గొప్పవారయ్యారని అన్నారు. అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బ రత్నమ్మ, డిప్యూటీ లైబ్రేరియన్ కందుల ఝాన్సీలక్ష్మి, విశ్రాంతి ఉద్యోగి ఎం.ఎస్ సుభాని, గ్రంథాలయ సిబ్బంది ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, గ్రంథాలయ ఉద్యమకారులు అనే అంశాలపై డాక్టర్ ఉప్పల శ్రీనివాస్ నిర్వహణలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

19న డీఫార్మసీలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజిలో 2025-26 సంవత్సరానికి రెండేళ్ల డిఫార్మసీ కోర్సులో కౌన్సెలింగ్ తర్వాత మిగిలిన సీట్లకు ఈనెల 19న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జె.ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బైపిసి, ఎంపిసి, ఒకేషనల్ ఇంటర్‌లో రెగ్యులర్‌గానీ, కంపార్ట్‌మెంట్‌లో ఉత్తీర్ణులు అయిన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవటానికి అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో, రూ.6300ల ఫీజు చెల్లించి అడ్మిషన్ పొందవచ్చన్నారు. స్పాట్ అడ్మిషన్ పొందే వారికి ఫీజు రాయితీ ఉండదని తెలిపారు. అదనపు సమాచారం కోసం 9247120305, 9848038769 నంబర్లలో సంప్రదించాలన్నారు.

గ్లోబల్ సర్టిఫికేషన్‌లో చలపతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు 32 మంది సాప్ ఇంటిలిజెన్స్ ఎంటర్‌ప్రైస్ గ్లోబల్ సర్టిఫికేషన్‌లో ఉత్తీర్ణులై ప్రతిభ చూపారని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయా విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ కళాశాల ఒప్పందం కుదుర్చుకున్న ఎస్‌ఎపి యూనివర్సిటీ అలియన్స్ సహకారంతో ఎండ్ టూ ఎండ్ బిజినెస్ ప్రాసెస్ ఫర్ సాప్ ఇంటిలిజెన్స్ ఎంటర్‌ప్రైస్‌లో తమ కళాశాల విద్యార్థులు గ్లోబల్ సర్టిఫికేషన్‌లో ఉత్తీర్ణత సాధించారన్నారు. వారందరికీ యూనివర్సిటీ వారు ధృవపత్రాలు అందించారన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, కళాశాల శిక్షణాధికారి తదితరులు పాల్గొన్నారు.



ధృవపత్రాలు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్

మధ్యాహ్న భోజన కార్మికురాలు శాంతిశ్రీకి పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - గుంటూరు

పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వండుతున్న సమయంలో ప్రమాదానికి గురైన మొవ్వ శాంతిశ్రీకి రూ.2 లక్షల పరిహారం ఇవ్వాలని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ కోరారు. గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రిలో చికిత్స పొందుతున్న శాంతిశ్రీని లక్ష్మీనారాయణ, కిన్నర్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఫిరంగిపురం మండలం, అమీనాబాద్ గ్రామంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలుగా పనిచేస్తున్న మొవ్వ శాంతిశ్రీ ఈనెల 12న మధ్యాహ్న భోజనం వండుతున్న సందర్భంగా కుక్కర్ సేఫ్టీ వాచార్ పేలి కుక్కర్ లోని పులుసు కూర శరీరంపై పడి తీవ్ర గాయాలపాలైందన తెలిపారు. బాధితురాలికి మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని, కుటుంబానికి పోషణ కోసం ఆర్థిక సహాయం చేసి ఆమెకు అండగా ఉండాలని కోరారు. ఘటన జరిగి నాలుగు రోజులవుతున్నా కనీసం పట్టించుకున్న వారు లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



ఒప్పంద పత్రంతో డైరెక్టర్, ప్రిన్సిపాల్

సిఐఐతో కళ్లం కాలేజి ఒప్పందం

ప్రజాశక్తి - గుంటూరు

విశాఖపట్నం వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సిఐఐ - భాగస్వామ్య సదస్సు-2025లో కళ్లం హరనాధరెడ్డి ఇంజినీరింగ్ కాలేజి భారత పరిశ్రమల సమాఖ్యతో అవగాహన ఒప్పందం అవగాహన ఒప్పందం కుదుర్చు కున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ మొవ్వ ఉమాశంకర రెడ్డి శనివారం తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా సిఐఐ వారు సెంటర్ ఫర్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో కళ్లం ఇంజినీరింగ్ కలేజికి ప్రత్యేక గుర్తింపు కల్పించడం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు డిజిటల్ ట్రాన్సర్మేషన్ ఫెసిలిటేషన్ సెంటర్‌గా సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఛైర్మన్ మోహన్‌రెడ్డి, డీన్, ఉపాధి కల్పన విభాగాధిపతి, ఎంఎస్‌ఎంఇ విభాగం సమన్వయకర్త పాల్గొన్నారు.

పవర్‌లిఫ్టింగ్‌లో విజ్ఞాన్స్ విద్యార్థినికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన ఈటూరి లక్ష్మీ వినయ శ్రీ జాతీయ స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించినట్లు వర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. శనివారం యూనివర్సిటీలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ సీఎస్ఈ-ఏఐఎంఎల్ మొదటి సంవత్సరం చదువుతున్న లక్ష్మీ వినయశ్రీ నవంబర్ 2 నుంచి 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో పవర్‌లిఫ్టింగ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఫెడరేషన్ కప్ (మెన్ అండ్ ఉమెన్) క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో 84 కేజీల విభాగంలో అద్భుత ప్రతిభ కనబర్చిందని తెలిపారు. ఆఖరి రౌండ్‌లో ఆమె బెంచ్ ప్రెస్, స్క్వాడ్, డెడ్ లిఫ్ట్ అనే మూడు కేటగిరీల్లో కలిపి 287.5 కిలోల బరువును ఎత్తి బంగారు పతకాన్ని కైవసం చేసుకుందన్నారు. ఈవిజయంతో లక్ష్మీ వినయశ్రీ వచ్చే ఏడాది మే నెలలో చైనాలో జరగబోయే ఏసియన్ గేమ్స్‌కు నేరుగా అర్హత సాధించిందని తెలిపారు. ఇది విజ్ఞాన్ యూనివర్సిటీకి గర్వకారణమని చెప్పారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా లక్ష్మీ వినయశ్రీ ప్రతిభను గుర్తించి వర్సిటీ తరపున 75 శాతం ఫీజు మినహాయింపు ఇచ్చినట్టు తెలిపారు. లక్ష్మీని అభినందించిన వారిలో వీసీ, ఆయా విభాగాల డీన్‌లు, కోచ్‌లు ఉన్నారు.



లక్ష్మీ వినయశ్రీని అభినందిస్తున్న వీసీ



మాట్లాడుతున్న జగ్గారావు

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-ఈపూరు

పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని రాష్ట్ర ఎన్ఎస్ఎమ్ఈ అభివృద్ధి బోర్డు డైరెక్టర్ రాపర్ల జగ్గారావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్య క్రమాన్ని నిర్వహించారు. రాపర్ల జగ్గారావు మాట్లా డుతూ ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత పాటించడం ద్వారా రోగాలు దరిచేరవన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ భోజనం చేసే సమయంలో చేతులు శుభ్రంగా కడగాలని సూచిం చారు. పర్యావరణానికి హాని కలిగించే పనులు చేయ కూడ దన్నారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఎంఈఓ రామతులసి, ప్రధానో పాధ్యాయులు ఏజేయం శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో శివరామకష్ణ, టిడిపి నాయకులు ఆర్ మురళి, బి. సైదులు, బి సుబ్బారావు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

విద్యార్థులకు ఆటలపోటీలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహు మతులు ఇచ్చారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా పట్టణానికి చెందిన శ్రీ సాయి కృష్ణ డెంటల్ కేర్ హాస్పిటల్ వైద్యులు శివరామకృష్ణ, తేజస్విని పాల్గొని ప్రశంగించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థు లందరూ విద్య పట్ల చిన్నప్పటి నుంచే ఆసక్తిని కనపర్చితే చిన్న వయసులోనే స్థిరపడటానికి ఐటిఐ మార్గమనీ, సాంకేతిక విద్యను అభ్యసించినప్పుడే జీవితంలో స్థిరపడ టానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ భవిష్యత్ పట్ల భరోసాను కల్పించేదే విద్య అని అలాంటి విద్యను త్రికరణ శుద్ధిగా అభ్యసించి స్థిరపడాలని అన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో హక్కులు ఉన్నాయనీ, వాటిలో విద్యాహక్కు ముఖ్యమైనదని అన్నారు. కార్యక్రమా నికి టీచర్ మస్తాన్ ఐటిఐలి కళాశాల ప్రిన్సిపల్ రమేష్ అధ్యక్షత వహించారు. అటల పోటీలలో విజేతలైన వారికి బహుమతులు ఇచ్చారు.విద్యార్థులు ఉపాధ్యాయ బృందము దయాసాగర్ శ్రావణి హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు సురేష్ పాల్గొన్నారు.



శ్రీనివాసరావును పరామర్శిస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వైద్యం కోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల పట్టణం 24వ వార్డుకు చెందిన బండారు చెన్నయ్య కుమారుడు బండారు శ్రీనివాసరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసు కొన్న పల్నాడు జిల్లా వైసిపి అధ్యక్షులు పిన్నెల్లి రామకష్ణారెడ్డి వారి ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును పరామర్శించి, మెరుగైన వైద్యం కోసం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు.

యర్రబాలెం పారిశ్రామికవాడకు విద్యుత్ వెలుగులు



విద్యుత్ దీపాలతో కాంతులీనుతున్న పారిశ్రామిక వాడ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం పారిశ్రామిక వాడ వీధులు రాత్రి వేళల్లో కాంతు లీనుతున్నాయి. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) సహకారంతో సుమారు రూ.3.50 లక్షలతో పారి శ్రామిక వాడలోని ఆయా వీధుల్లో విద్యుత్ తీగెలతో పాటు 40 విద్యుత్ లైట్లు అమర్చడంతో పారిశ్రామిక వాడ వీధులు విద్యుత్ కాంతులీనుతున్నాయి. అంతకు ముందు రాత్రి వేళల్లో కొందరు యువకులు పారిశ్రామికవాడలోని రహదారు లపై బహిరంగంగా మద్యం సేవించడంతో పాటు మత్తులో తరచూ వీధిలైట్లు పగులగొట్టేవారు. దీంతో పారి శ్రామిక వాడలోని రహదారులు చీకటిమయంగా ఉండేవి. ఈ చీకటి లోనే కొందరు యువకులు రహదారులపై కూర్చొని మద్యం సేవించడం ఆనవాయితీగా మారింది. అదేమని అడిగిన పరి శ్రమల యజమానులతో మద్యం బాబులు వాగ్వివాదానికి దిగేవారు. దీంతో పరిశ్రమల యజమానులు కొంతకాలం మిన్నకుండిపోయారు. అయితే కాలక్రమేణా పారిశ్రామికవాడ లో విద్యుత్ లైట్లు కనుమరుగు కావడంతో రాత్రివేళ రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఐలా సహకారంతో పారిశ్రామికవాడలోని వీధు ల్లో ఉన్న విద్యుత్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేశారు. దీంతో రాత్రి వేళ మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్టపడటంతో పాటు చీకట్లో రాకపోకల ఇబ్బందులు తీరాయి. కాగా రాత్రి వేళ పారిశ్రామిక వాడ ప్రాంతంలో మంగళగిరి రూరల్ పోలీసులు ప్రత్యేక బీటు ఏర్పాటు చేసి మందుబాబుల ఆగడాలను అరికట్టాలని పలువురు పరిశ్రమల యజమా నులు కోరుతున్నారు.

సౌర విద్యుదుత్పత్తికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - రెంటచింతల

ఇంధన పొదుపు కాలుష్య నివారణను దృష్టిలో ఉంచుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సౌర విద్యుదుత్పత్తికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని వాటిని వినియోగించు కుంటే నిండుగా వెలుగులు ప్రసరిస్తాయని బిల్లులు ఉండవని అధిక విద్యుత్ బిల్లులు చెల్లించేవారంతా సౌర విద్యుత్ వైపు అడుగులు వేయాలని అప్పుడు ప్రతి ఇంటిని ఓ పవర్ జనరేట్‌గా మార్చు కోవచ్చు అని జిల్లా ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ ప్రత్తిపాటి విజయ్‌కుమార్ కోరారు. శనివారం రెంటచింతల విద్యుత్ సబ్ స్టేషన్లో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్(రీవ్యాప్ట్ డిస్ట్రి బ్యూషన్ సెక్టార్ స్కీం) పనులను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోలార్ పవర్ ఏర్పాటుకు ఒక కిలోవాటు సబ్సీడీ రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు మూడు కిలోవాట్లకు రూ.78 వేల వరకు రాయితీ వర్తిస్తుందన్నారు. ఒకసారి



మాట్లాడుతున్న ప్రత్తిపాటి విజయకుమార్

ఏర్పాటు చేసుకుంటే 25 సంవత్సరాల వరకు వినియో గంలో ఉంటుందని విద్యుత్ బిల్లులు ఆదా కావడంతో పాటు మిగులు విద్యుత్‌ను డిస్కంలకు విక్రయించ వచ్చ న్నారు. మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, కారంపూడి మండలల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటుకు లైన్ క్లియరైందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డీఈఈ పి.ఆనందరావు, ఏఈలు మస్తాన్ వలి, సీపీ బాబయ్య, శ్రీనివాసాచారి, ఆచ్యుత్ శ్రీను, సుదర్శన్, వెంకటరెడ్డి, రాజు పాల్గొన్నారు..



గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్న విద్యార్థులు

షుగర్ వ్యాధిపై సర్వే

ప్రజాశక్తి పెదకూరపాడు

షుగర్ వ్యాధిపై శ్రీ కాకతీయ జూనియర్ డిగ్రీ కళాశాలల జాతీయ విద్యార్థి సేవా విభాగం విద్యార్థులు సర్వే చేశారు. శనివారం మండలంలోని లగడపాడు, కన్నెగండ్ల గ్రామాల్లో షుగర్, హైపర్ టెన్షన్‌లకు సంబం ధించిన సర్వే నిర్వహించారు. కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షించడానికి నాగార్జున యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డి నేటర్ వి.దివ్య తేజోమూర్తి పరిశీ లించారు.వారు విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ పౌరులైన విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణతో కూడిన సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచు కోవాలని అందుకే దేశ వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ విద్యార్థి సేవా విభాగాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శ్రీ కాకతీయ విద్యాసంస్థల జాతీయ సేవా విభాగం విద్యార్థులను శ్రీ కాకతీయ విద్యాసంస్థలు సెక్రటరీ, కరస్పాండెంట్ దీవి లలిత బాబు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఇ అశోక్ బాబు మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్స్ షేక్ కరీం ఎం. వందనంబాబు కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహిస్తున్నారని వారిని అభినందించారు.

పాముకాటుతో మహిళ మృతి

ప్రజాశక్తి - పెదకూరపాడు



షేక్ కోదన్ బి

పాము కాటుతో మండలం లోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన షేక్ కోదన్ బి (45) మృతి చెందింది. శనివారం ఉద యం తమ పొలంలో పత్తి తీస్తున్నారు. ఆమెతోపాటు ఐదు గురు కూలీలతో కలిపి పత్తి తీస్తున్నారు. ఆ క్రమంలో త్రాసు పాము కాటేసినట్లు ఆమె గమనించింది. వెంటనే బంధువులు పెదకూరపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ సాధ్యం కాదని సత్తెనపల్లికి సిఫార్సు చేశారు. అక్కడ ఒక ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారు. అప్పటికే ప్రాణం పోయిందని డాక్టర్ నిర్ధారించారు. ఈ సంఘటనతో ఆ గ్రామమంతా భయాందోళనలతో దిగ్భ్రాంతి చెందారు. అందరి తో కలిసి మెలిసి మాట్లాడే ఆమె కళ్ళముందే మరణించడం జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొంది.

నిర్మాణ పనులు అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి - తాడికొండ

మండలంలోని తాడికొండ పంచాయతీ కార్యాలయం వద్ద చెరువు కట్ట ఆక్రమించి నిర్మిస్తున్న మస్జీద్‌కు అనుమతులు లేవంటూ గతంలో పనులను స్థానిక పంచాయతీ కార్యదర్శి అడ్డు కున్నారు. అనంతరం ఎటువంటి నిర్మాణాలు చేయ కూడదని తహశీల్దార్ మెహర్‌కుమార్ 145 సెక్షన్ విధించారు. మస్జీద్ ప్రక్కనే నిర్మిస్తున్న సత్సంఘ్ నిర్మాణానదారులకు పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం మస్జీద్ నిర్మాణ పనులు ప్రారంభించారు. విషయం తెలుసు కున్న పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి రహమాన్, ఈఓపిఆర్డి రమణయ్య మస్జీద్ పెద్దలతో పనులు చేపట్టవద్దని తెలిపారు. రమణయ్య సత్సంగ్ నిర్వహదారుల వద్ద రూ.3 లక్షలు తీసు కొని నిర్మాణాలకు వారికి అనుమతులు ఇచ్చారని తాము ఎట్టిపరిస్థితిలో నిర్మాణం ఆపమని చెప్పడంతో చేసేది లేక అధికారులు అక్కడ నుంచి వెనుతిరిగారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరిక్షల కు విజయవాడ బి.సి స్టడీ సర్కిల్ ద్వారా ఇవ్వనున్న ఉచిత శిక్షణ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కతిక శుక్లా సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు బయోడేటాతో పాటు రెండు ఫోటోలు, విద్యా, కుల, ఆదాయ ధవీకరణ పత్రాలు, ఆదార్, పాన్ కార్డు జిరాక్స్ కాపీలతో దరఖాస్తుతో ఈ నెల 25 లోగా జిల్లా బి.సి సంక్షేమ-సాదికారత అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ 1 లక్ష లోపు మాత్రమే ఉండాలన్నారు.మరిన్ని వివరాలకు జిల్లా బి.సి. సంక్షేమ శాఖ కార్యాలయంలో లేదా 9030453891,7660937002 నందు సంప్రదించాలని సూచించారు.

రెండవ రోజు గ్రంథాలయ ఉత్సవాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మురికిపూడిలో రెండోరోజు పుస్తక ప్రదర్శన పద్యాల పోటీ లు ఈ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రధాన అధ్యాపకులు, గ్రామ పెద్దలు కొమ్మనబోయిన రామారావు, గ్రామ రెవెన్యూ అధికారి మద్దూరి కోటేశ్వరరావు పాల్గొ న్నారు. రిబ్బన్ కట్‌చేసి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిచారు. కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, గ్రంథా లయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. క్రోసూ రు శాఖ గ్రంథాలయాధికారి వీరాంజమ్మ మాట్లాడుతూ పుస్తకాలు విజ్ఞానాన్ని పెంచి, మంచి ఆలోచనలను పంచు తాయని తెలిపారు. ఎస్‌టియు రాష్ట్రకౌన్సిలర్ గేరా మోహనరావు మాట్లాడారు. గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు. షేక్ నజ్మా పాల్గొని విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన పెదకూరపాడు గ్రంథాలయ అధికారి మహమ్మద్ ఆలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు కాకాని వెంకటరమణ మాట్లాడుతూ గ్రంథాలయంలో మహనీయుల జీవితాలు, స్వతంత్ర సమ ర యోధుల జీవితాలపై పుస్తకాలు, విజ్ఞానదాయక మైన పుస్తకాలు ఉన్నాయన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించు కోచ్చునని మాచర్లశాఖా గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి మాచర్ల మెర్సీ అన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో పుస్తక ప్రదర్మన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పుస్తక ప్రదర్శలో కాంపిటేటివ్ బుక్స్, ప్రముఖుల జీవిత చరిత్రలు, సైన్స్, ఆధ్యాత్మిక, మోరల్ స్టోరీస్ మొదలైన పుస్తకాలు ప్రదర్మనలో ఉంచి విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మెర్సీ కోరారు. జడ్‌పి గర్ల్స్ హైస్కూల్ పిఈటి నాగవేణి, శ్రీనివాసరావు, స్వరూప పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కొత్తపేట మహిళ బాలల గ్రంథాలయంలో రెండో రోజు నిర్వహిం చారు. గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత ఆధ్వర్యం లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెనాలి మంఎలాధి కారిణి అత్తోట దీప్తి పాల్గొన్నారు. విద్యార్థులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తక పఠనం అల వరచుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. చిన్నచిన్న కథల పుస్తకాలు మొదలుకుని మహనీ యుల జీవిత చరిత్రలను పఠించడం ద్వారా విజ్ఞానం కలుగుతుందన్నారు.అనంతం ర్యాలీగా బయలుదేరి గ్రంథా లయాల ప్రాముఖ్యతను చాటిచెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, మెప్మా సిఎంఎం విజయలక్ష్మి, సిహెచ్ శ్రీదేవి, హరికిషన్, అలపర్తి వెంకటేశ్వరావు, కొత్తపేట విద్యార్థినులు పాల్గొన్నారు.